www.andhrajyothy.com

# ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

సోమవారం | 10-6-2024

Visakhapatnam | Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru | విశాఖపట్నం

## ఐదేళ్లు పోస్టింగ్ ఇవ్వకుండా కక్ష!

**పోలీసుల్లో టీడీపీ సానుభూతిపరులంటూ వివక్ష**

- ఎక్కడో పోస్టింగ్ ఇచ్చినా డీఐజీ ఆఫీసుకు అటాచ్‌మెంట్
- విశాఖ రేంజ్‌లో ఐదేళ్లూ డీఐజీ ఆఫీసులోనే ఓ సీఐ
- రాష్ట్రవ్యాప్తంగా 20 మంది బాధిత ఇన్‌స్పెక్టర్లు



విశాఖపట్నం, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): పోలీస్ శాఖలో టీడీపీ సానుభూతిపరులని ముద్రవేసి కొంతమంది సీఐల పట్ల వైసీపీ ప్రభుత్వం తీవ్ర వివక్ష చూపించింది. వారిలో కొందరికి ఐదేళ్లపాటు, మరికొందరికి మూడున్నరేళ్లపాటు పోస్టింగ్ ఇవ్వకుండా రేంజ్ కార్యాలయాలకు అటాచ్‌మెంట్ చేసి కక్షసాధింపులకు పాల్పడింది. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో టీడీపీకి అనుకూలంగా పని చేశారంటూ కొంతమంది అధికారులు, ఉద్యోగుల పట్ల ప్రభుత్వ పెద్దలు కక్షసాధింపు ప్రారంభించారు. ఒక సామాజిక మిగతా 2వ పేజీలో...

## కొంపముంచిన విద్యా దీవెన!

- ఇంజనీరింగ్ ఫైనలియర్ విద్యార్థులకు మూడు విడతల పెండింగ్
- సర్టిఫికెట్లు ఇవ్వాలంటే ఫీజు చెల్లించాల్సిందేనంటున్న యాజమాన్యాలు
- అప్పులు చేసి చెల్లిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

జగనన్న విద్యా దీవెన

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

**రాష్ట్రంలో అన్ని వ్యవస్థలనూ భ్రష్టు పట్టించిన వైసీపీ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతోనూ చెలగాటమాడిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకానికి విద్యా దీవెనగా నామకరణం చేసి, కళాశాలల యాజమాన్యాలకు బదులుగా విద్యార్థుల తల్లుల ఖాతాలకు జమచేస్తామని ప్రకటించిన ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో ఇంజనీరింగ్ చివరి సంవత్సరం విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారింది. మొత్తం బకాయిలు చెల్లిస్తేనే సర్టిఫికెట్లు ఇస్తామని కళాశాలల యాజమాన్యాలు మెలిక పెట్టడంతో చేసేది లేక అప్పులు చేసి ఫీజులు చెల్లించాల్సిన పరిస్థితి ఎదురవుతోంది.**

గత విద్యా సంవత్సరానికి సంబంధించి వైసీపీ ప్రభుత్వం విద్యా దీవెన నిధులను పెండింగ్‌లో పెట్టింది. ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి ఒకే ఒక్క విడత విడుదల చేసింది. మిగిలిన మూడు విడతలపై స్పష్టత ఇవ్వలేదు. విద్యా సంవత్సరం ముగింపుదశకు వచ్చిన తరుణంలో అనేక కాలేజీలు ఫీజులు చెల్లించాలని విద్యార్థులపై ఒత్తిడి పెంచాయి. లేదంటే ప్రాజెక్టు వర్కులకు అనుమతించమని స్పష్టం చేయడంతో అప్పులు చేసి మరీ ఫీజులు చెల్లిస్తున్నారు. రెండు, మూడు విడతల ఫీజులను కొందరు చెల్లించి, నాలుగో విడత పెండింగ్ పెట్టగా, మరికొందరు రెండో విడత చెల్లించి, మిగిలినవి పెండింగ్ పెట్టారు. వీరందరిపై ఇప్పుడు యాజమాన్యాలు ఒత్తిడి తెస్తున్నాయి. విద్యా దీవెన పేరుతో జగన్ సర్కారు తమను తీవ్ర

మిగతా 2వ పేజీలో...

## పబ్‌ల్లో డ్రగ్స్ కల్చర్



**విచ్చలవిడి వినియోగంపై సీపీ రవిశంకర్ అయ్యన్నార్‌కు సమాచారం**

**గతరాత్రి ఆకస్మికంగా నగరంలోని కొన్ని పబ్‌లపై దాడులు**

- సీసీ కెమెరాలు, హార్డ్‌డిస్క్‌లు స్వాధీనం
- పరిశీలనలో ఉల్లంఘనలు తేలితే కఠినచర్యలు

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)



**నగరంలోని పబ్‌ల్లో డ్రగ్స్ వినియోగం జరుగుతున్నట్టు ప్రచారం జరుగుతోంది. దీనిపై నగర పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్‌కు కొందరు ఫిర్యాదు చేసినట్టు సమాచారం. దీంతో శనివారం అర్ధరాత్రి త్రీటౌన్‌తోపాటు మధురవాడ, ఆరిలోవ పోలీస్‌స్టేషన్ల పరిధిలో కొన్నిపబ్‌లపై పోలీసులు ఆకస్మికసోదాలు నిర్వహించడం చర్చనీయాంశంగా మారింది.**

నగరంలో సుమారు 50కి పైగా పబ్‌లు ఉన్నాయి. వీటన్నింటిలో లైవ్ మ్యూజిక్‌తోపాటు మద్యం సేవించేందుకు అనుమతి ఉంది. అశ్లీల నృత్యాలు చేసినా, రాత్రి 12 గంటల తర్వాత పబ్ నిర్వహించినా చట్టపరమైన చర్యలకు గురికావాల్సి వుంటుంది. పాశ్చాత్య సంస్కృతి నేపథ్యంలో నగరంలో కొంతమంది యువతీ యువకులు పబ్ సంస్కృతికి అలవాటుపడుతున్నారు. సాయంత్రమైతే చాలు స్నేహితులతో కలిసి పబ్‌కు వెళ్లి ఎంజాయ్ చేస్తున్నారు. అక్కడ మద్యంతోపాటు కొన్నిరకాల మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలను కూడా వినియోగిస్తున్నట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. డిమాండ్ పెరుగుతుండడంతో నగరంలో పబ్‌లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. వీటికి పోలీస్, ఎక్సైజ్‌శాఖ నుంచి అనుమతులు పొందాల్సి ఉన్నప్పటికీ కొన్నిచోట్ల అనధికారికంగానే నిర్వహిస్తున్నారని సమాచారం.

కాగా నగరంలోని కొన్ని పబ్‌లు అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారుతున్నాయనే విమర్శలున్నాయి. లైవ్‌మ్యూజిక్, మద్యంతోపాటు డ్రగ్స్ వినియోగం, అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయనే ప్రచారం జరుగుతోంది. ఇటీవల బెంగళూరు రేవ్‌పార్టీ ఉదంతం నేపథ్యంలో నగరంలో పబ్ సంస్కృతి చర్చనీయాంశంగా మారింది. బీచ్‌రోడ్డుతోపాటు సిరిపురం, డాబాగార్డెన్స్, రుషికొండ, మధురవాడ, భీమిలి, ద్వారకానగర్, గాజువాక తదితర ప్రాంతాల్లోని కొన్ని పబ్‌ల్లో ఇదే తరహా వ్యవహారం నడుస్తున్నట్టు సమాచారం. ఈ విషయం పోలీస్ కమిషనర్ దృష్టికి చేరడంతో నగరంలోని పబ్‌లపై ఆకస్మికదాడులు నిర్వహించాలని శనివారం రాత్రి ఆదేశించినట్టు పోలీస్ అధికారులు చెబుతున్నారు. ఈ మేరకు దిశ పోలీస్‌స్టేషన్ ఏసీపీ వివేకానంద ఆధ్వర్యంలో త్రీటౌన్, పీఎం పాలెం పోలీస్‌స్టేషన్ల పరిధిలోని పబ్‌ల్లో శనివారం అర్ధరాత్రి సోదాలు నిర్వహించారు. ఆ సమయంలో ఎలాంటి ఉల్లంఘనలు కనిపించకపోయినప్పటికీ, అనుమానాస్పదంగా కనిపించిన పబ్‌ల్లో సీసీ కెమెరాల డిజిటల్ వీడియో రికార్డు (డీవీఆర్) హార్డ్ డిస్క్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్టు తెలిసింది. వాటిని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత ఉల్లంఘనలు ఏమైనా ఉంటే ఆయా పబ్‌లపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ అధికారి ఒకరు వివరించారు.

## జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో మెరిశారు

**ఓబీసీ కేటగిరీలో జిల్లా విద్యార్థికి జాతీయ స్థాయి ప్రథమ ర్యాంకు**

- ఓపెన్ కేటగిరీలో 100 లోపు ముగ్గురికి...
- 50 మంది పైగా 1000 లోపు ర్యాంకులు
- కార్పొరేట్ విద్యార్థులదే హవా



ఎం.బాలాదిత్య 1వ ర్యాంకు (ఓబీసీ)



ఎం.రిషి వర్ధన్ 14వ ర్యాంకు (ఓబీసీ)



ఎస్.జ్యోతిరాదిత్య 55వ ర్యాంకు



రెడ్డి అనిల్ 206వ ర్యాంకు



ధనుకొండ శ్రీనిధి 326వ ర్యాంకు

విశాఖపట్నం, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): జాతీయస్థాయిలో ఐఐటీ, తత్సమాన విద్యా సంస్థల్లో ప్రవేశాలకు నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షలలో విశాఖ విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. నగరంలో కార్పొరేట్ విద్యా సంస్థలలో చదివిన విద్యార్థులే ఎక్కువగా ర్యాంకులు సాధించారు. ఓబీసీ కేటగిరీలో జాతీయస్థాయిలో మచ్చా బాలాదిత్య ప్రథమర్యాంకు (ఓపెన్ కేటగిరీలో 11వ ర్యాంకు) సాధించాడు. ఓబీసీ కేటగిరీలో మజ్జి రిషీవర్ధన్ నాలుగో ర్యాంకు (ఓపెన్ కేటగిరీలో 59వ ర్యాంకు), ఈడబ్లుఎస్ కేటగిరీలో ఎలమంచిలి హర్షవర్ధన్ 14వ ర్యాంకు (జనరల్ కేటగిరీలో 170వ ర్యాంకు) సాధించారు. ఓపెన్ కేటగిరీలో ఎస్.జ్యోతిరాదిత్య 55వ ర్యాంకు, సీహెచ్.చక్రధర్ 112, ఎం.సాయి శివ లోచన 165, రెడ్డి అనిల్ 185, ఐ.రాజేష్ 206, ఎం.మణికంఠ పృథ్వీ 235, ధనుకొండ శ్రీనిధి 326, ఎస్.సాత్విక్ 399 ర్యాంకు సాధించారు. ఎస్సీ కేటగిరీలో డి.రేవతి ఈశ్వర్ 37, కె.సమన్వదీప్ 81, ఓబీసీ పీడబ్ల్యుడీ పి.లక్ష్మీనరసింహనాయుడు జాతీయస్థాయిలో ఐదో ర్యాంకు సాధించారు.

నగరంలో పలు కార్పొరేట్ కళాశాలల్లో మిగతా 2వ పేజీలో...

## మురళీనగర్‌లో అంధకారం



మురళీనగర్ 48ఏ బస్సు రూటులో అంధకారం

**జీవీఎంసీ నిర్లక్ష్యంతో పలు వీధులు, రహదారుల్లో చీకట్లు అలుముకుంటున్నాయి. ప్రధాన రహదారుల్లో సైతం లైట్ల నిర్వహణ అధ్వానంగా ఉంది. దీంతో అంధకారంలోనే జనాలు రాకపోకలు సాగించాల్సి వస్తోంది. మరోవైపు పగటి వేళల్లోనూ పలుచోట్ల వీధి దీపాలు వెలుగుతూ కనిపిస్తున్నాయి. వీటి నిర్వహణ సరిగా లేక ఈ దుస్థితి నెలకొంటోంది. విద్యుత్ వృథా అవుతోంది.**

**మురళీనగర్, జూన్ 9 ;** ప్రధాన రోడ్లలో వీధి దీపాలులేక రాత్రి వేళ రాకపోకలకు ఇబ్బందులు తప్పడం లేదు. మాధవధార అంబేడ్కర్ కాలనీ ఆఖరి బస్టాపు నుంచి మురళీనగర్, మాధవధార పాత ఊరు, ఎన్‌జీసీఓస్ కాలనీ, సీఐఎస్ఎఫ్ క్వార్టర్సు మీదుగా మధుసూదన్‌నగర్, కైలాసపురం, పోర్టు ఆసుపత్రి వరకు ఇదే పరిస్థితి నెలకొంటోంది. రాత్రి వేళ వాహనాలు అతి సమీపంలోకి వచ్చే వరకు గుర్తించడం కష్టంగా మారుతోంది. సీఐఎస్ఎఫ్ క్వార్టర్సు వద్ద మలుపు తిరిగి పోర్టు క్వార్టర్సుకు చేరే దారిలోనూ కటిక చీకటి వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. జీవీఎంసీ వీధి లైట్ల నిర్వహణ వ్యవస్థ గాడి తప్పడంతో ఈ దుస్థితి నెలకొంటోంది. కాలనీల్లో వెలగని దీపాల వల్ల అంధకారం అలుముకుంటోంది. మాధవధార నాలుగురోడ్ల జంక్షన్, సెక్టరు-8 మురళీనగర్ నాలుగు రోడ్ల జంక్షన్ సహా పార్కుల వద్ద కూడా వెలుగు లేక పాదచారులు, వాహనదారులు సమస్య ఎదుర్కొంటున్నారు. ఇకనైనా జీవీఎంసీ వీధి లైట్ల నిర్వహణ వ్యవస్థను గాడిలో పెట్టాలని వాహనదారులు, నివాసితులు కోరుతున్నారు.

# ప్రధాన రహదారుల్లో చీకట్లు

» పూర్ణామార్కెట్ రోడ్డులో పదిరోజులుగా వెలగని వీధి దీపాలు



దుర్గాలమ్మ గుడి వద్ద వెలగని వీధి లైట్లు

**పూర్ణామార్కెట్, జూన్ 9:** పూర్ణామార్కెట్ నుంచి దుర్గాలమ్మ గుడి వైపు మార్గంలో చీకట్లు కమ్ముకున్నాయి. గత పదిరోజులుగా వీధి లైట్లు వెలగడంలేదు. పార్కింగ్ స్థలాల్లో కొనుగోలుదారులు నడిచివెళ్లేందుకు కూడా ఇబ్బందులు పడుతున్నారు. వ్యాపారుల దుకాణాల దీపాల వెలుగులో పాదచారులు, స్థానికులు రాకపోకలు సాగిస్తున్నారు. రాత్రి 10 తర్వాత దుకాణాలు మూసివేయడంతో పరిసరాలన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఈమార్గంలో చీకటితోపాటు కుక్కల భయంతో జనం వణికి పోతున్నారు. స్థానిక కార్పొరేటర్, జీవీఎంసీ అధికారుల ఈ విషయం పట్టించుకోవడంపై స్థానికులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. వన్‌టౌన్ పరిధిలో అనేక వార్డుల్లో వీధి దీపాలు వెలగడంలేదు. దీనికితోడు ఉదయం పూట కొన్ని పలుచోట్ల వీధి లైట్లు వెలుగుతుండడం విశేషం. ఇకనైనా వీధి దీపాలు సక్రమంగా వెలిగేలా జీవీఎంసీ అధికారులు చర్యలు తీసుకోవాలని జనాలు కోరుతున్నారు.

## పట్టపగలు విద్యుత్ వెలుగులు

» గ్రేటర్ 45, 47వ వార్డుల పరిధిలో నిర్లక్ష్యం



సాలిగ్రామపురంలోని వెలుగుతున్న లైట్



స్వీపర్స్ క్వార్టర్స్ ప్రాంతంలో...

**అక్కయ్యపాలెం, జూన్ 9:** గ్రేటర్ 45, 47వ వార్డుల పరిధిలోని సాలిగ్రామపురం, స్వీపర్స్ క్వార్టర్స్‌లో కొద్దిరోజులుగా వీధి దీపాలు రాత్రి, పగలు అనే తేడా లేకుండా వెలుగుతూనే ఉన్నాయి. విద్యుత్‌శాఖ సిబ్బంది వీధి దీపాలను సాయంత్రం సమయంలో వేసి మరుసటి రోజు ఉదయాన్ని ఆఫ్ చేయాలి. కానీ వారు అలా చేయకపోవడంతో విద్యుత్ వృథా అవు తోంది. దీని వల్ల ఒక్కోసారి సాయంత్రం వీధిలైట్లు సక్రమంగా వెలిగించక ఆయా ప్రాంతాల్లో చీకటి అలుముకుంటోంది. ఫలితంగా రాకపోకలు సా గించే స్థానికులు, వాహనచోదకులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు. స్వీపర్స్ క్వార్టర్స్ ప్రాంతంలోని సులాబ్ కాంప్లెక్స్ పక్కన ఉన్న హైమాస్ట్ రింగ్ లైట్లలో ఒక్కటి మాత్రమే వెలుగుతుండగా, మిగతా మూడు లైట్లు కూడా వెలగడం లేదు. విద్యుత్‌శాఖాధికారులు స్పందించి విద్యుత్ వృథా కాకుండా పట్టపగలు వెలుగుతున్న వీధి దీపాలను ఉదయం పూట ఆఫ్ చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## అయ్యన్నకు శుభాకాంక్షలు తెలిపిన నేతలు



అయ్యన్న పాత్రుడుతో 34 వార్డు నాయకులు

**జ్ఞానాపురం, జూన్ 9 :** టీడీపీ సీనియర్ నాయకుడు, నర్సీపట్నం ఎమ్మెల్యే చింతకాయల అయ్యన్నపాత్రుడును 34 వ వార్డు టీడీపీ సీనియర్ నాయకులు వాసుపల్లి రామ్‌కుమార్, దర్శన్ సత్యనారాయణ, తాతారావు, బి.అప్పారావు తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు ఎంపీ శ్రీభరత్ రాక

**డాబాగార్డెన్స్, జూన్ 9:** విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్ సోమవారం నగరానికి రానున్నారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 వరకు స్థానిక ఎంవీపీలోని తన కార్యాలయంలో టీడీపీ కార్యకర్తలు, అభిమానులకు అందుబాటులో ఉంటారు.

## బాలికను కాపాడిన లైఫ్ గార్డులు



కాపాడిన బాలికతో లైఫ్ గార్డులు

**మహారాణిపేట, జూన్ 9:** సముద్రంలో మునిగిపోతున్న బాలికను లైఫ్‌గార్డులు రక్షించారు. జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్‌వర్మ తెలిపిన వివరాలివి.. ఆదివారం రామ్‌నగర్ ప్రాంతానికి చెం దిన సుధ (16) ఆర్కే బీచ్‌కు కుటుంబ సభ్యులతో వెళ్లింది. ఆట విడుపుగా సముద్రంలో స్నా నానికి దిగిన ఆమె అలల తాకిడికి లోనికి వెళ్లిపోయింది. దీంతో కుటుంబ సభ్యులు వేసిన కేకలకు జీవీఎంసీ లైఫ్‌గార్డులు ఆనంద్, వాసు, అచ్చన్నవెంటనే సముద్రంలోకి వెళ్లి బాలికను రక్షించి ఒడ్డుకు తీసుకువచ్చారు.

## షాదీఖానాలో మెగా జాబ్‌మేళా

**అక్కయ్యపాలెం, జూన్ 9:** అసోసియేషన్ ఆఫ్ ముస్లిం ప్రొఫెషనల్స్, విశాఖ ముస్లింఎడ్యుకేషనల్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ వెల్ఫేర్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో అబిద్‌నగర్‌లోని షాదీఖానాలో జాబ్ మేళా నిర్వహించారు. సుమారు 350 మందికి పైగాఅభ్యర్థులు పాల్గొనగా, 190 మంది ఉద్యోగాలు పొందారు. సొసైటీ అధ్యక్షుడు రహమతుల్లాహ్ బేగ్, ఎం.రజాక్, అహ్మద్ అలీ తదితరులున్నారు.

## ఆటలతో ఆరోగ్యకర జీవనం



క్రికెట్ మ్యాచ్‌లో విశాల్ గున్నీ, చార్టెడ్ అకౌంటెంట్స్, డాక్టర్స్ తదితరులు

**డాబాగార్డెన్స్, జూన్ 9:** ప్రతీ ఒక్కరూ ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యమివ్వాలని విశాఖ రేంజ్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ (డీఐజీ) విశాల్ గున్నీ అన్నారు. ఆదివారంబీఎంసీసీ బిగ్ మ్యాన్ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో వాల్తేరు గ్రౌండ్‌లో నిర్వహించి బీఎంసీఎల్ క్రికెట్ లీగ్ 1 పోటీలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో పాల్గొనేందుకు వయస్సుతో సంబంధం లేదన్నారు. ఆరు జట్లుగా చార్టెడ్ అకౌంటెంట్స్‌కు చెందిన వారంతా ఈ పోటీలో పాల్గొనడం స్ఫూర్తిదాయకమన్నారు. బిగ్‌మ్యాన్ క్లబ్ అధ్యక్షులు సీఏ తేజ ఎస్.ఎస్.ఆర్, కార్యదర్శి డా.సప్ప నరేష్ మాట్లాడుతూ నిత్యం పనిఒత్తిడితో ఉన్న వారికి ఆటలతో ఉపశమనం కలుగుతుందన్నారు.కార్యక్రమంలో బిగ్‌మ్యాన్ క్రికెట్ లీగ్ చైర్మన్ డీఎస్ఆర్ పాల్గొన్నారు. అనంతరం విశాల్‌గున్నీ కాసేపు క్రికెట్ ఆడుతూ ఉత్సాహపరిచారు.

## పాపా హోంకు కంప్యూటర్ల వితరణ




కంప్యూటర్లు అందిస్తున్న రోటరీ ప్రతినిధులు

**సీతమ్మధార, జూన్ 9:** సీతమ్మధార మారుతీనగర్‌లోని పాపాహోం బాలికల వసతి గృహంలో రోటరీ క్లబ్ విశాఖ పోర్ట్ సిటీ కమిటీ వారి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ కేన్సర్ ఆసుపత్రి సీఎస్ఆర్ నిధుల ద్వారా రెండు కంప్యూటర్లను రోటరీక్లబ్ గవర్నర్ ఆర్వీ సుబ్బారావు అందచేశారు. రోటరీ క్లబ్ విశాఖ పోర్ట్ సిటీ అధ్యక్షుడు ఆర్ రామకృష్ణారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ వి. మురళీకృష్ణ, క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ డీవీ వర్మ, కార్యదర్శి ఎన్ఎస్ఎన్ రాజు, కోశాధికారి కేవీ రమణ, పాపాహోమ్ అధ్యక్షులు డి.సూర్యప్రకాశరావు, కార్యదర్శి ప్రకాశరావు, రమేష్ చంద్ర జైన్, పి.వెంకటేశ్వరరావు, ఎంవీ రాజశేఖర్, ఎంవీవీ సత్యనారాయణ పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**అక్కయ్యపాలెం, జూన్ 9 :** నిర్వహణ పనులు చేపడుతున్నందున సోమవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఏపీఈపీడీసీఎల్ ఈఈ బి.సింహాచలం నాయుడు తెలిపారు. నరసింహనగర్, రైతుబజారు, రవీంద్ర హాస్పిటల్ ఏరియా, ఫుడెక్స్ రోడ్డు, బీఎస్ లే అవుట్, ఈటర్ స్టాప్ రెస్టారెంట్ ప్రాంతాల్లో వినియోగదారులు సహకరించాలని కోరారు.

## 12న రామోజీరావు సంతాపసభ

**డాబాగార్డెన్స్, జూన్ 9:** ఈనాడు గ్రూప్ సంస్థల చైర్మన్ రామోజీరావు మృతిపై సంతాప సభను ఈ నెల 12న బుధవారం సాయంత్రం నిర్వహించనున్నట్టు వీఎఫ్ఎస్ కార్యదర్శి ప్రకాశరావు తెలిపారు. విశాఖ పౌరగ్రంథాలయంలో నిర్వహించనున్న కార్యక్రమంలో రామోజీరావు సినీ నిర్మాతగా సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వంలో రూపుదిద్దుకున్న మయూరి తెలుగు సినిమాను ఉచితంగా ప్రదర్శిస్తున్నామన్నారు.



మాట్లాడుతున్న జనసేన ఇన్‌చార్జి ఉషాకిరణ్



వంశీకృష్ణను సత్కరిస్తున్న పూర్ణామార్కెట్ వ్యాపార సంఘం ప్రతినిధులు

# కూటమి శ్రేణుల విజయోత్సవాలు

**అక్కయ్యపాలెం, జూన్ 9:** జనసేన పార్టీ ఘన విజయం సాధించడంతో 43వ వార్డు అధ్యక్షురాలు గారపాటి లక్ష్మి ఆధ్వర్యంలో విజయోత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఉత్తర నియోజకవర్గ ఇన్‌చార్జి పసుపులేటి ఉషాకిరణ్ హాజరై కేక్ కట్ చేసి పార్టీ అధినేత పవన్ కల్యాణ్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనసేన పార్టీ శతశాతం స్ట్రైక్ రేట్‌తో ప్రభంజనం సృష్టించిందని చెప్పారు. వైసీపీ విముక్తి ఆంధ్రప్రదేశ్ కావాలని పవన్ కల్యాణ్ అనుకున్నారని, అది నెరవేరిందనని తెలిపారు. రానున్న రోజుల్లో వి శాఖ విశ్వనగరంగా ఆవిర్భవిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నీరుకొండ దివాకర్, బండి కన్నా, మాణిక్యాలరావు, దామోదర్, భాస్కర్ పాల్గొన్నారు.

**మోదీ ప్రమాణ స్వీకారం సందర్భంగా...**

భారత ప్రధానిగా మూడోసారి నరేంద్ర మోదీ ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా ఎనభై అడుగుల రోడ్డులో 26వ వార్డు బీజేపీ అధ్యక్షుడు కేవీ కుమార్ ఆధ్వర్యంలో టీడీపీ, బీజేపీ నాయకులు ఆదివారం రాత్రి సంబరాలు జరిపారు. ఈ మేరకు వారు స్వీట్లు పంచారు. నాయకులు బొడ్డేటి రవికుమార్, పద్మ, కాళ్ల శ్రీని వాస్, సతీష్ గార ఈశ్వరరావు, జగన్నాధరావు, గురుగోవింద్ పాల్గొన్నారు.

**పూర్ణామార్కెట్ ప్రక్షాళనకు చర్యలు: వంశీకృష్ణ**



మిఠాయిలు తినిపించుకుంటున్న బీజేపీ నాయకులు

**పూర్ణామార్కెట్:** పూర్ణామార్కెట్ ప్రక్షాళనకు చర్యలు తీసుకుంటానని దక్షిణ ఎమ్మెల్యేగా గెలుపొందిన వంశీకృష్ణశ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం పూర్ణామార్కెట్ వరసిద్ధి వినాయక వర్తక సంఘం కార్యదర్శి గంగాడ గోవింద్, వ్యాపారులు వంశీ కృష్ణను కలసి ఎన్నికల్లో ఘన విజయం సాధించినందుకు పుష్ప గుచ్ఛమిచ్చి అభినందించారు. రోడ్డు విస్తరణతో దుకాణాలు కోల్పోయిన వారికి తగిన న్యాయం చేయాలని వర్తక సంఘం కార్యదర్శి గోవింద్ విన్నవించారు. మార్కెట్ వెలుపల అనధికార వ్యాపారాలను కట్టడి చేయాలని కోరారు. దీనిపై స్పందించిన వంశీకృష్ణ త్వరలోనే చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

## పార్కులో అభివృద్ధి పనులు



వాకింగ్ ట్రాక్ పనులు పర్యవేక్షిస్తున్న పార్కు అధ్యక్షుడు వరప్రసాద్

**మాధవధార, జూన్ 9;** స్థానిక వైశాఖీ స్పోర్ట్సు పార్కులో ఆధునీకరణ పనులు ఆరంభించారు. రోజు ఉదయం సాయంత్రం వేళల్లో వచ్చేవారికి వాకింగ్ ట్రాక్‌ను మరింత అనువుగా పార్కు అధ్యక్షులు సనపల.వరప్రసాద్ ఆధ్వర్యంలో పనులు నిర్వహిస్తున్నారు. పార్కు సభ్యులతో పాటు పరిసర వాసులు ఆహ్లాదం, ఆరోగ్య సాధనకు ఉపకరించే పరికరాలతో పాటు స్కేటింగ్ పార్కు, స్విమ్మింగ్ పూల్ తదితర వసతులు కల్పించనున్నట్టు ఆయన పేర్కొన్నారు.

## అండర్- 19 క్రికెట్‌లో విశాఖ ఘన విజయం

**విశాఖపట్నం (స్పోర్ట్సు), జూన్ 9:** నార్త్‌జోన్ అంతర్ జిల్లా అండర్-19 మహిళల క్రికెట్ టోర్నీలో భాగంగా ఆదివారం జరిగిన మ్యాచ్‌లో విశాఖ జట్టు 167 పరుగుల భారీ తేడాతో శ్రీకాకుళంపై ఘన విజయం సాధించింది. డాక్టర్ పీవీజీ రాజు ఏసీఏ స్పోర్ట్సు కాంప్లెక్స్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన విశాఖ నిర్ణీత 50 ఓవర్లలో తొమ్మిది వికెట్లకు 311 పరుగుల భారీ స్కోరు చేసింది. ఓపెనర్ షాజహాన్ బేగం (118), మిడిల్ ఆర్డర్ సీహెచ్.తమన్నా (109) సెంచరీలతో విరుచుకుపడ్డారు. శ్రీకాకుళం బౌలర్లలో ఎం.భానుమతి మూడు వికెట్లు తీయగా కుముదిని, వనజాక్షి చెరో రెండు వికెట్లు తీశారు. లక్ష్య ఛేదనలో శ్రీకాకుళం నిర్ణీత 50 ఓవర్లలో నాలుగు వికెట్లకు 144 పరుగులు చేసి ఓటమి పాలైంది. జట్టులో జాహ్నవి (37), శిరీష (27), సోధిత (21) రాణించారు. విశాఖ బౌలర్ పి.వైష్ణవి రెండు వికెట్లు పడగొట్టారు.

## కొంపముంచిన విద్యా దీవెన!

1వ పేజీ తరువాయి

ఇబ్బందులకు గురిచేసిందని, వారంతా వాపోతున్నారు.

**రిలీవ్ అయిన విద్యార్థులు..**

ఈ విద్యా సంవత్సరంలో ఇంజనీరింగ్ ఫైనలియర్ విద్యార్థులకు మార్చి-ఏప్రిల్ మధ్య జరిగిన ఎనిమిదో సెమిస్టర్ ఫలితాలు విడుదలయ్యాయి. చాలామంది క్యాంపస్ ఇంటర్వ్యూల్లో ఉద్యోగాలకు ఎంపికయ్యారు. వారికి సర్టిఫికెట్లు అవసరం కావడంతో కాలేజీలకు వెళుతున్నారు. అయితే ఫీజులు చెల్లిస్తేనే సర్టిఫికెట్లు ఇస్తామని యాజమాన్యాలు తెగేసి చెబుతున్నాయి. ప్రభుత్వం నిధులు విడుదల చేయలేదని, రాగానే ఇస్తామని చెప్పినా ససేమిరా అంటున్నాయి. దీంతో అప్పులు చేసి, కట్టాల్సిన పరిస్థితి నెలకొందని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. జిల్లాలో ఇలా ఫీజు చెల్లించాల్సిన విద్యార్థులు సుమారు ఏడు వేల మంది వరకు ఉంటారని చెబుతున్నారు.

**మూడు విడతల మాటేమిటో?**

ప్రభుత్వం 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి విద్యా దీవెన మొత్తాన్ని ఒకసారి మాత్రమే విడుదల చేసింది. మిగిలిన మూడు విడతలు పెండింగ్‌లో పెట్టింది. ప్రస్తుతం ప్రభుత్వం మారింది. దీంతో నిధుల విడుదలపై అనుమానాలు రేకెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో మొత్తం ఫీజులు చెల్లిస్తేనే సర్టిఫికెట్లు ఇస్తామని కళాశాలల యాజమాన్యాలు స్పష్టం చేస్తున్నాయి.

## ఐదేళ్లు పోస్టింగ్ ఇవ్వకుండా కక్ష!

1వ పేజీ తరువాయి

వర్గానికి చెందిన అధికారులు, ఉద్యోగులంతా టీడీపీకి సానుభూతిపరులని, తమకు శత్రువులు అన్నట్టుగా వ్యవహరించారు. అలాంటి వారిని గుర్తించి ఎక్కడా పోస్టింగ్ ఇవ్వకుండా మానసిక క్షోభ అనుభవించేలా చేశారు. పోలీస్ శాఖలో రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 20 మంది సర్కిల్ ఇన్‌స్పెక్టర్లను ఇలా ఉన్నతాధికారులు ఇబ్బందిపెట్టారు. విశాఖ రేంజ్‌లో ఒక సీఐకు ఐదేళ్లపాటు పోస్టింగ్ ఇవ్వకుండా రేంజ్ కార్యాలయంలోనే పడివుండేలా చేశారు. కొంతకాలంపాటు వీఆర్‌లో ఉంచి జీతం కూడా ఇవ్వలేదు. తర్వాత ఇంటెలిజెన్స్‌కు డిప్యుటేషన్‌పై పంపినప్పటికీ ఒక్కరోజు కూడా అక్కడ డ్యూటీ చేయనీయకుండానే రేంజ్ కార్యాలయానికి తిరిగి అటాచ్‌మెంట్ చేశారు. రాష్ట్రంలో కొంతమంది సీఐలకు మూడున్నరేళ్లు నుంచి అలాంటి పరిస్థితే కల్పించారు. సీఐలకు తప్పనిసరిగా ఎక్కడో ఒకచోట పోస్టింగ్ లేదా డిప్యుటేషన్ ఇవ్వాలి. వారంతా డిప్యుటేషన్‌పై సీఐడీ, ఇంటెలిజెన్స్, విజిలెన్స్ విభాగాలకు వెళ్లేందుకు ఉన్నతాధికారులకు అర్జీలు పెట్టుకున్నారు. అయితే అప్పటి పోలీస్ ఉన్నతాధికారులు అలాంటి వారందరికీ ఇంటెలిజెన్స్, సీఐడీలో డిప్యుటేషన్ ఇచ్చినప్పటికీ, ఆయాచోట్ల జాయినింగ్ రిపోర్టు ఇవ్వడానికి వెళ్లినప్పుడే తిరిగి రేంజ్ కార్యాలయాలకు అటాచ్‌మెంట్ ఇస్తూ ఆదేశాలు ఇచ్చేవారు. వారంతా ప్రతిరోజూ ఉదయం డీఐజీ కార్యాలయం/రేంజ్ కార్యాలయానికి తమ సొంత వాహనంపై వెళ్లి.. సాయంత్రం వరకూ ఉండి తిరిగి ఇంటికి వెళ్లిపోయేవారు. ఏ పనిలేదుకదా అని మధ్యలో ఇంటికి వెళ్లి వద్దామనుకుంటే ఉన్నతాధికారుల అనుమతి తీసుకోవాల్సిందే. అలాకాకుండా బయటకు వెళితే మాత్రం శాఖాపరమైన చర్యలకు గురికావాల్సి ఉంటుంది. రేంజ్ కార్యాలయంలోని అధికారులు ఏ బాధ్యత అప్పగిస్తే అది చేయాల్సి ఉంటుంది. ఎక్కడైనా బందోబస్తుకు వెళ్లాలని చెప్పినా, ఒక కానిస్టేబుల్‌స్థాయి ఉద్యోగి చేయాల్సిన పని చేయాలని చెప్పినా సరే ఎదురు సమాధానం చెప్పకుండా చేయాల్సిన పరిస్థితి కల్పించి ఇబ్బంది పెట్టారు. ఇప్పుడు ఇలాంటివారందరూ కొత్త ప్రభుత్వం రావడంతో ఊపిరి పీల్చుకుంటున్నారు. తమకు ఎక్కడోచోట పోస్టింగ్‌లు లభిస్తాయని ఆశాభావంతో ఉన్నారు.

## జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో మెరిశారు

1వ పేజీ తరువాయి

చదువుకుంటున్న ముగ్గురు విద్యార్థులు జాతీయస్థాయి ఓపెన్ కేటగిరీలో, 500 లోపు ఎనిమిది మంది, మొత్తంగా 1000లోపు 50 మంది వరకు ర్యాంకులు సాధించారు. అందిన వివరాల మేరకు ఐఐటీ/ తత్సమాన విద్యా సంస్థల్లో సుమారు 500 మందికిపైగా సీట్లు పొందే స్థాయిలో ర్యాంకులు సాధించారు.



# జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో శ్రీచైతన్య హవా



ర్యాంకులు సాధించిన విద్యార్థులతో ఏజీఎం రమణ

**మద్దిలపాలెం, జూన్ 9 :** జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో శ్రీచైతన్య విద్యా సంస్థల విద్యార్థులు తమ హవా కొనసాగించారు. ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన వారు ఆదివారం విడుదలైన జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లోనూ మెరిశారు. వందలోపు ఒకరు, వెయ్యిలోపు 12 మంది ర్యాంకులు సాధించి, సత్తా చాటారు. ఎస్. జ్యోతిరాదిత్య 55, సీహెచ్ చక్రధర్ 112, ఎం. సాయిశివలోహన్ 165, రెడ్డి అనిల్ 185, ఐ. రాజేష్ 206, ఎం.మణికంఠ పృథ్వీరాజ్ 235, డి. శ్రీనిధి 326, ఎ. సాత్విక్ 399, టి. దీరజేశ్వర్ 693, బి.తన్మయ్ 779, హర్ష వర్ధన్ 780, రామలింగంనాయుడు 803, జయవర్ధన్ 879వ ర్యాంకు సాధించారు. విద్యార్థులను విద్యా సంస్థల ఏజీఎం కేవీ రమణ అభినందించారు.

# జేఈఈలో ఫిట్జి విద్యార్థుల విజయదుందుభి



ర్యాంకులు సాధించిన విద్యార్థులతో అధ్యాపకులు

**సీతమ్మధార, జూన్ 9:** ఐఐటీ జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు సంబంధించి ఆదివారం వెలువడిన ఫలితాల్లో ఫిట్జి విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించారు. మొదటి పది ఆల్ ఇండియా ర్యాంకుల్లో ఈ కళాశాల విద్యార్థులు నాలుగు కైవసం చేసుకున్నారు. వేదా లాహోటి 1వ ర్యాంకు, ఆదిత్య 2వ ర్యాంకు, రాజదీప్ మిశ్రా 6వ ర్యాంకు, కె.తేజేశ్వర్ ఐ ఆర్ 8వ ర్యాంకు ఓ పెన్ కేటగిరిలో సాధించారు. ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరిలో ఫిట్జి వైజాగ్ విద్యార్థులు.. శ్రీరామవెంకటకృష్ణ 717వ ర్యాంక్, డీఎస్ఎస్ఎస్ అరవింద్ 2232వ ర్యాంకు, కృష్ణ శ్రీకర్‌రెడ్డి 2244వ ర్యాంక్, సాయి సంజయ్ 2448వ ర్యాంక్, జి. పార్థవ్ చంద్ర ఆదిత్య 2914వ ర్యాంక్, ఎల్. సాయి వెంకట కార్తీక్ 3064వ ర్యాంక్, హంసిని కానూరి 3621వ ర్యాంక్, నిఖిలేష్ కిరిటీ 3944వ ర్యాంక్, యోగాదిత్య జి 4836వ ర్యాంక్‌ను పొందారు. మొత్తం 227 మంది విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షకు హాజరుకాగా, 194 మంది విద్యార్థులు వివిధ ఐఐటీలలో సీటు పొందే ర్యాంకులను సాధించారు. ఈ సందర్భంగా మేనేజింగ్ పార్టనర్ పెండేల మస్తాన్‌రావు మట్లాడుతూ... ఈ విజయానికి కారణమైన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, అధ్యాపకులను అభినందించారు.

## నారాయణ విద్యార్థుల ప్రభంజనం




విద్యార్థులతో డీజీఎం హనుమంతరావు, డీన్ రామలింగేశ్వరరావు

**సిరిపురం, జూన్ 9 :** జేఈఈ అడ్వాన్స్‌డ్ 2024 ఫలితాల్లో నారాయణ విద్యా సంస్థలు మరోసారి విజయ కేతనం ఎగురవేసినట్టు ఆ సంస్థ డీజీఎం హనుమంతరావు, డీన్ జి. రామలింగేశ్వరరావు తెలిపారు. ఆదివారం వారు తమ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. జేఈఈ అడ్వాన్స్‌డ్ ఆలిండియా ఫలితాల్లో వివిధ కేటగిరీల్లో 1, 4, 5, 37, 74, 75, 77, 81, 88, 96 ర్యాంకులతో పాటు 1000 లోపు ర్యాంకులను విశాఖపట్నం నారాయణ విద్యార్థులు ఓపెన్ కేటగిరీలో సాధించారని చెప్పారు. మచ్చ బాలాదిత్య 11వ ర్యాంకు, మజ్జి రిషి వర్ధన్ 59, యలమంచిలి హర్షవర్ధన్ 170, బంకూరు భరత్‌కుమార్ 516, అల్లు హేమంత్ 521, పువ్వల రేవంత్ సాయి 535, చింటు సతీష్‌కుమార్ 637, మరడన భాను ప్రకాశ్ 703, దాకి మాధవరావు 889, ఉత్తరపల్లి ఆర్యవర్ధననాయుడు 962, పిల్లా సుజ్ఞనారాయణ 996వ ర్యాంకు సాధించినట్టు తెలిపారు. అలాగే వెయ్యిలోపు ర్యాంకులు 11 మందికి వచ్చాయన్నారు. విద్యార్థులు ర్యాంకుల సాధనలోఅధ్యాప కుల కృషి ఎంతో ఉందని కొనియాడారు. అనంతరం ర్యాంకుల సాధించిన విద్యార్థులను డీజీఎం, డీన్, ప్రిన్సిపాళ్లు అభినందించారు.



పురందేశ్వరికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న కరణంరెడ్డి

## ఎంపీ పురందేశ్వరికి అభినందనలు

**గాజువాక, జూన్ 9:** బీజేపీ ఎంపీగా ఎన్నికైన దగ్గుబాటి పురందేశ్వరిని గాజువాక నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో పలువురు నాయకులు ఆదివారం డిల్లీలో కలిసి అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు విజయం సాధించడం గొప్ప విషయమని, దీంతో రాష్ట్రాభివృద్ధి మరింత పరుగులు పెడుతుందని పురందేశ్వరి పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎం.ప్రకాశ్, వెంకటరావు పాల్గొన్నారు.

### ఐదు బోరింగులు ప్రారంభం

**పెదగంట్యాడ, జూన్ 9:** జీవీఎంసీ 75వ వార్డులో నీటి ఎద్దడి నివారణకు నెల్లిముక్కు, శీకువానిపాలెం, మొల్లివానిపాలెం, నీలాపువీధి, దొమ్మేటి వీధుల్లో ఏర్పాటు చేసిన బోరింగులను కార్పొరేటర్ పులి లక్ష్మీబాయి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 75వ వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని నిర్ణయించి, ఆ మేరకు పనులు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పులి వెంకటరమణారెడ్డి, కూటమి నాయకులు నమ్మి అప్పారావు, కోన చిన అప్పారావు, నాయకులు ముసలయ్య, జి.గురప్ప, ఎం.పెంటయ్య, బొంగు రాజు, తదితరులు పాల్గొన్నారు.

### మోదీకి శారదాపీఠం అభినందనలు

**పెందుర్తి, జూన్ 9:** దేశ ప్రధానిగా మూడోసారి ప్రమాణస్వీకారం చేసిన నరేంద్ర మోదీకి విశాఖ శారదా పీఠం అభినందనలు తెలిపింది. ఈ సందర్భంగా ఆదివారం చిముషిడివాడలోని శారదాపీఠంలో ఉత్తర పీఠాధిపతి స్వాత్మానందేంద్ర సరస్వతి మాట్లాడుతూ భారతదేశం సనాతన హైందవతత్వాన్ని అయోధ్య రామమందిరం రూపంలో నిలబెట్టారన్నారు. దేశాన్ని ఆర్థిక శక్తిగా మలచి ప్రపంచ దేశాలకు ప్రధాని మోదీ దిక్సూచి అయ్యారన్నారు. శారదాపీఠం అధిష్ఠాన దేవత రాజశ్యామల అమ్మవారి అనుగ్రహం ఎప్పుడూ మోదీకి ఉండాలని ఆయన తన సందేశంలో పేర్కొన్నారు.

### తుది దశకు చేరుకున్న జోనల్ కార్యాలయం మరమ్మతు పనులు



కార్యాలయ ముఖద్వారం వద్ద సాగుతున్న పనులు

**వేపగుంట జూన్ 9:** జీవీఎంసీ 94వ వార్డు పరిధిలోని వేపగుంట జోనల్ కార్యాలయ మరమ్మతు పనులు తుది దశకు చేరుకున్నాయి. ఇందులో భాగంగా జోనల్ కార్యాలయం ముందు భాగంలో కొత్త ఆర్చి, అదనపు గదులు, సీలింగ్, విద్యుదీకరణ, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ విభాగాలకు సీలింగ్ తదితర పనులు చేపట్టారు. ఆయా పనులకు సుమారు రూ.65 లక్షలు వెచ్చిస్తున్నారు. కార్యాలయం పేరును ముందు భాగంలో ఉన్న ఆర్చి వద్ద ఏర్పాటు చేయనున్నట్టు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు.

### కాలానుగుణంగా బోధన సాగాలి

**మల్కాపురం, జూన్ 9:** స్వయం ప్రతిపత్తి కళాశాలల్లో పరీక్షలను ఆయా కాలేజీలే నిర్వహిస్తాయి కాబట్టి ప్రశ్నపత్రాల తయారీలో అత్యంత జాగ్రత్త వహించాలని ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి అకడమిక్ ఆఫీసర్ డాక్టర్ శ్రీరంగం మాథ్యూ అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో స్వయం ప్రతిపత్తిపై నిర్వహిస్తున్న రెండో రోజైన ఆదివారం జరిగిన వర్క్ షాప్‌లో ఆయన మాట్లాడారు. పరీక్ష పత్రాల తయారీ, ఫలితాల ప్రకటనను అత్యంత పారదర్శకంగా చేపట్టాలన్నారు. సెమిస్టర్ పరీక్షల నిర్వహణ, అంతర్గత మార్కుల నిర్ధారణ, తదితర అంశాల గురించి వివరించారు. అనంతరం మాథ్యూను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమకుమారి, తదితరులు సత్కరించారు.

## సినిమా గైడ్

- **సత్యభామ :** సంగం, ఊర్వశి (కంచరపాలెం), నరసింహ (గోపాలపట్నం), శ్రీకన్య (గాజువాక)
- **మనమే :** జగదాంబ, శ్రీకన్య, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), మినీమోహిని (గాజువాక), శ్రీహరిపురం (ఎస్.వి.సి.లిఖిత)
- **లవ్ మౌలి :** శారద, లక్ష్మి (గాజువాక)
- **గోల్డ్ నెం.1 :** శ్రీకాంతి
- **గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి :** శరత్, లక్ష్మీకాంత్ (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), సీతారామయ్య (పరవాడ), నటరాజ్-1 (పెందుర్తి), శ్రీరాములమ్మ (తగరపువలస)
- **గం గం గణేశా :** శ్రీవెంకటేశ్వర, సౌజన్య (గోపాలపట్నం), అరుణ (పెదగంట్యాడ), గణేష్ (తగరపువలస)
- **భజే వాయు వేగం :** మెలోడి, శ్రీరామ, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), తాతా (తగరపువలస), నటరాజ్-2 (పెందుర్తి)
- **లవ్‌మీ :** గోకుల్, శ్రీనరసింహ (గోపాలపట్నం), శ్రీకన్య-2 (గాజువాక), సప్తగిరి (తగరపువలస)

## రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 30, టమాటా 46, వంకాయలు (తెలుపు) 20, వంకాయలు (నలుపు) 20, బెండకాయలు 30, పచ్చిమిర్చి 58, కాకరకాయలు 44, బీరకాయలు 46, ఆనపకాయ 24, కాలీఫ్లవర్ 42, క్యాబేజీ 25, క్యారెట్ 28, దొండకాయలు 22, బంగాళదుంపలు 29, అరటికాయ (పె) 6, మునక్కాడలు (కిలో) 58, అల్లం (పాతది) 156, బరబటి 40, ముల్లంగి 28, నిమ్మకాయలు (కిలో) 65, గోరుచిక్కుడు 38, దోసకాయలు 20, వెల్లుల్లి (పెద్దవి) 180, కొబ్బరికాయ (పెద్దది) 23, బీన్స్ (పెన్సిల్) 110, పొటల్స్ 38, కీరదోస 28, క్యాప్సికమ్ 76, పొట్లకాయ (పెద్దది) 20, చేమదుంపలు 44, చిలగడదుంపలు 36, కంద 64, దేముడుచిక్కుడు 66, కొండఉసిరి 75, కరివేపాకు (కిలో) 35, కొత్తిమీర (పెద్ద కట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాలకూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 40, బూడిద గుమ్మడికాయ 28, కర్రపెండలం 24, మామిడి అల్లం 70, బొప్పాయి 33, జామకాయలు (కిలో) 48.

### కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

| | |
|---|---|
| విశాఖపట్నం | 475 |
| విజయనగరం | 479 |
| శ్రీకాకుళం | 479 |

### చికెన్ ధరలు

బ్యాగ్

| | | |
|---|---|---|
| రైతు ధర | -- | 125 |
| ఫారం ధర | -- | 145 |
| విత్ స్కిన్ | -- | 260 |
| స్కిన్‌లెస్ | -- | 270 |

# దుర్భరంగా మురుగు కాలువలు

**పూర్తిగా పాడైపోవడంతో పారిశ్రామికవాడలో ఎక్కడికక్కడ నిలిచిపోతున్న మురుగు నీరు**

**తీవ్ర దుర్వాసన, దోమల విజృంభణ**

**వివిధ పరిశ్రమలు లోడింగ్, అన్ లోడింగ్‌కు వచ్చే వినియోగదారులు, సిబ్బందికి తప్పని ఇబ్బందులు**

**పట్టించుకోని పారిశ్రామికవాడ పాలకవర్గ ప్రతినిధులు, జీవీఎంసీ అధికారులు**

**పెదగంట్యాడ, జూన్ 9:** పెదగంట్యాడ పారిశ్రామికవాడలోని మురుగు కాలువలు దుర్భర స్థితికి చేరుకున్నాయి. కొన్నిచోట్ల మురుగు కాలువలు ఉన్నాయన్న ఆనవాళ్లు సైతం కానరావడం లేదు. దీంతో పలు పరిశ్రమల నుంచి వెలువడుతున్న వాడుక నీరంతా ఎక్కడికక్కడ నిలిచిపోతోంది. కాలువలకు ఇరుపక్కలా ఉన్న సిమెంటు అంచులు విరిగిపోయి డ్రైనేజీలో పడిపోవడంతో మురుగు నీరు ముందుకు సాగే దారే లేకుండా పోయింది. దీంతో నెలల తరబడి మురుగు నీరు నిలిచిపోవడం.. అందులో చెత్తాచెదారం పేరుకుపోవడంతో తీవ్ర దుర్గంధం వెదజల్లుతోంది. దోమలు కూడా స్వైరవిహారం చేస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో ఏ మాత్రం వర్షం కురుసినా నీరంతా రోడ్డుపైకి వచ్చేసి లోతట్టు ప్రాంతాల్లో చెత్తాచెదారం నిలిచిపోవడం సర్వసాధారణంగా మారింది. ఎగువ ప్రాంతాల నుంచి వచ్చిన మురుగు సాఫీగా దిగువకు పోయేందుకు వీల్లేనందునే ఈ దుస్థితి నెలకొందని పలువురు పేర్కొంటున్నారు. పారిశ్రామికవాడ ఏర్పాటు సమయంలో నిర్మించిన డ్రైనేజీ వ్యవస్థను ఎప్పటికప్పుడు



చెత్తాచెదారంతో నిండిన పారిశ్రామికవాడలోని మురుగు కాలువ

పర్యవేక్షించకపోవడం, పాడైన చోట్ల పునర్నిర్మాణ పనులు చేపట్టకపోవడం వల్లే ఈ పరిస్థితి నెలకొందని చెప్పవచ్చు. ఇలాంటి డ్రైనేజీ వ్యవస్థ వల్ల పారిశ్రామిక వాడ ప్రతిష్ఠ మసకబారుతోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

పారిశ్రామికవాడలోని వివిధ పరిశ్రమలకు ముడి పదార్థాలు తెచ్చేందుకు, ఇక్కడ నుంచి ఉత్పత్తులను తీసుకువెళ్లేందుకు దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వినియోగదారులు, సిబ్బంది లారీలు, ఇతర రవాణా వాహనాలతో వస్తుంటారు. సరకు లోడింగ్, అన్‌లోడింగ్ అయ్యేంత వరకు వీరంతా రోడ్డు పక్కనే ఉండాల్సి వస్తుంది. అయితే మురుగు కాలువల నుంచి వస్తున్న దుర్వాసన వల్ల తాము తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రాత్రిపూట ఇక్కడ ఉండలేకపోతున్నామని, దోమల దాడితో నిద్ర పోలేకపోతున్నామని వాపోతున్నారు. ఇక్కడి పరిస్థితి ఇంత అధ్వానంగా ఉన్నా పారిశ్రామికవాడ పాలకవర్గం, జీవీఎంసీ అధికారులు పట్టించుకోకపోవడం దారుణమని పలువురు పారిశ్రామికవేత్తలు, కార్మికులు పేర్కొంటున్నారు. దోమకాటు వల్ల రోగాల బారినపడతామేనని భయాందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా మురుగు కాలువలను ఆధునీకరించేందుకు పారిశ్రామికవాడ పాలకమండలి ప్రతినిధులు, జీవీఎంసీ అధికారులు తగిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



వ్యర్థాలతో పూడుకుపోయిన కాలువ

# పల్లా శ్రీనివాసరావుకు అభినందనల వెల్లువ

**గాజువాక, జూన్ 9:** సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో గాజువాక ఎమ్మె ల్యేగా విజయం సాధించిన పల్లా శ్రీనివాసరావును ఆదివారం టీడీపీ 88వ వార్డు సీనియర్ నాయకుడు గొలగాని సన్యాసిరావు ఆధ్వర్యంలో పలువురు నాయకులు ఇక్కడి టీడీపీ కార్యాలయంలో కలిసి అభినందనలు తెలిపారు. గాజువాక ప్రజలు ఓ మంచి వ్యక్తిని ఎమ్మెల్యేగా గెలిపించుకున్నారని, త్వరలో పల్లా మంత్రి కావాలని నాయకులు ఆకాంక్షించారు. అనంతరం పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ గాజువాక ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు నరసింగరావు, వెంకటరావు, అశోక్, అప్పారావు, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



పల్లా శ్రీనివాసరావును సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేస్తున్న నాయకులు

**పెదగంట్యాడ:** గాజువాక నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఎన్నికైన పల్లా శ్రీనివాసరావును టీడీపీ పెదగంట్యాడ ఎస్సీ సెల్ నాయకులు ఆదివారం కలిసి అభినందనలు తెలిపారు. గాజువాకలోని టీడీపీ కార్యాలయంలో పల్లాకు దుశ్శాలువా కప్పి సత్కరించారు. అనంతరం పల్లా మాట్లాడుతూ తన విజయానికి కూటమి కార్యకర్తలే కారణమన్నారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి పెద్దాడ సోమునాయుడు, పెదగంట్యాడ ఎస్సీ సెల్ నాయకులు టేకేటి అప్పారావు, జి.పోలయ్య, పి.అప్పలస్వామి, పి.సరోజిని, పి.లక్ష్మి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉక్కు ప్రైవేటీకరణను కూటమి ప్రభుత్వం నిలిపివేయాలి

**పరిరక్షణ పోరాట కమిటీ నాయకుడు దొమ్మేటి అప్పారావు**

**కూర్మన్నపాలెం, జూన్ 9:** స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను కూటమి ప్రభుత్వం నిలుపుదల చేయాలని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకుడు దొమ్మేటి అప్పారావు కోరారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను నిరసిస్తూ కూర్మన్నపాలెంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆదివారం నాటికి 1,214వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉక్కు కర్మాగారాన్ని ప్రభుత్వ రంగంలోనే కొనసాగించేలా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగువాళ్లందరూ కేంద్రంపై ఒత్తిడి తేవాలన్నారు. స్టీల్‌ప్లాంటు కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన అమరవీరులకు జోహార్లు అని అన్నారు. కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ మాట్లాడుతూ విశాఖ ఉక్కు కర్మాగారానికి కేంద్రం కేవలం రూ.ఐదువేల కోట్లు పెట్టుబడి పెడితే తిరిగి ట్యాక్సుల రూపంలో రూ.50 వేల కోట్లు చెల్లించిన ఘనత స్టీలుప్లాంటుదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గణపతి రెడ్డి, వరసాల శ్రీనివాసరావు, సత్యారావు, అప్పారావు, నమ్మి సింహాద్రి, పి.సోమునాయుడు, గంగవరం గోపి, వేములపాటి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న అప్పారావు

# అక్షర యోధుడు రామోజీరావుకు నివాళి

**అగనంపూడి, జూన్ 9:** అక్షర యోధుడు, ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు మరణం తీరని లోటు అని తెలుగు మహిళ 79వ వార్డు అధ్యక్షురాలు గొల్లవిల్లి కనకభవానీ అన్నారు. వార్డు పరిధిలోని శనివాడలో ఆదివారం రామోజీరావు చిత్రపటానికి ఆమె పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు గురు గోవింద్, గొల్లవిల్లి వెంకటరావు, దేవి, స్నేహలత, రామలక్ష్మి, మంగ, తదితరులు పాల్గొన్నారు.

**అక్కిరెడ్డిపాలెం:** తెలుగుదేశం పార్టీ 68వ వార్డు కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం రామోజీరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు సర్వసిద్ధి అనంతలక్ష్మి మాట్లాడుతూ పత్రికా రంగంలో నూతన ఆవిష్కరణలను ప్రవేశపెట్టిన ఘనత రామోజీరావుకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు గండికోట తాతారావు, కె.మురళీ, గోవింద్, పైడిరాజు, తదితరులు పాల్గొన్నారు.



అక్కిరెడ్డిపాలెంలో రామోజీరావుకు నివాళులర్పిస్తున్న దృశ్యం

**మల్కాపురం:** అక్షర యోధుడు రామోజీరావు మరణం పాత్రికేయ లోకానికి తీరని లోటు అని పారిశ్రామిక ప్రాంతానికి చెందిన పలువురు విలేకరులు పేర్కొన్నారు. శ్రీహరిపురంలోని వైష్ణవి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఉదయం రామోజీరావు సంతాప సభను నిర్వహించి విలేకరుల సంఘం నివాళులర్పించింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఈనాడు పత్రిక ప్రస్థానం విశాఖ నుంచే మొదలైందన్నారు. అలాగే ఇటీవల మృతి చెందిన విలేకరి కేఎం నాయుడుకు నివాళులర్పించారు. కార్యక్రమంలో విలేకరుల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



గాజువాకలో కేక్ కట్ చేసిన దీనంకొండ కృష్ణంరాజు

## దేశాన్ని బలమైన శక్తిగా మార్చిన ఘనత మోదీ సొంతం

**బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దీనంకొండ కృష్ణంరాజు**

**గాజువాక, జూన్ 9:** ప్రధానిగా మూడోసారి నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకారం చేయడం దేశ ప్రజల అదృష్టమని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దీనంకొండ కృష్ణంరాజు అన్నారు. ప్రధానిగా మోదీ ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఆదివారం గాజువాకలో కేక్ కట్ చేశాక పలు ప్రాంతాల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో దేశాన్ని బలమైన శక్తిగా మార్చిన ఘనత పీఎం మోదీకే దక్కుతుందన్నారు. కేంద్ర కేబినెట్‌లో తెలుగు రాష్ట్రాలకు మోదీ అధిక ప్రాధాన్యం ఇవ్వడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో బీజేపీ, జనసేన, టీడీపీ నాయకులు దీనంకొండ పావని, బొడ్డేడ రమణ, కేవీఎస్ శంకరరావు, మురళీదేవి, సంతోష్‌కుమార్‌రాజు, తదితరులు పాల్గొన్నారు.

### గ్రీన్‌సిటీలో ఉచిత నేత్ర, దంత వైద్య శిబిరం

**కూర్మన్నపాలెం, జూన్ 9:** జీవీఎంసీ 88వ వార్డు వైజాగ్ ప్రొఫైల్స్ గ్రీన్‌సిటీలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. ఈ శిబిరాన్ని వైజాగ్ ప్రొఫైల్స్ ఎండీ బండి సురేశ్‌కుమార్, డైరెక్టర్ వీవీ కృష్ణారావులు ప్రారంభించారు. అనంతరం కృష్ణారావు మాట్లాడుతూ ఎస్ఎన్ ఆస్పత్రి, స్మార్ట్ డెంటల్ కేర్, వేద నేత్రాలయం ఆధ్వర్యంలో ఉచిత నేత్ర, దంత వైద్య శిబిరాలను ఏర్పాటు చేశామన్నారు. సుమారు 400 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యులు కుందన, రవితేజ, శ్రీఫణికుమార్, నీతూ చౌదరి, పంకజ్, కీర్తి, రామకృష్ణ, ప్రసాద్, సునీల్, గణేశ్, తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా గురు అర్జున్ దేవ్‌జీ బలిదాన కార్యక్రమం

**సింధియా, జూన్ 9:** సిక్కుల ఆరాధ్య దైవం గురు అర్జున్ దేవ్‌జీ బలిదానం కార్యక్రమాన్ని ఆదివారం సిక్కు మతస్థులు భక్తిప్రపత్తులతో చేపట్టారు. ఈ సందర్భంగా రహదారి గుండా రాకపోకలు సాగించిన వారికి రోజ్ మిల్క్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో సిక్కులు పాల్గొన్నారు.



జైయాంధ్ర కాలనీవాసులతో మాట్లాడుతున్న పోలీస్ అధికారి

## కొత్త వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**మల్కాపురం క్రైమ్ ఎస్ఐ ఎంఎస్‌వీ ప్రసాదరావు**

**మల్కాపురం/ సింధియా, జూన్ 9:** కొత్త వ్యక్తుల పట్ల చాలా అప్రమత్తంగా ఉండాలని, ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా ఏ ప్రమాదమైనా జరగవచ్చునని మల్కాపురం క్రైమ్ ఎస్ఐ ఎంఎస్‌వీ ప్రసాదరావు సూచించారు. స్థానిక జైయాంధ్ర కాలనీలో ఆదివారం సాయంత్రం స్థానికులతో సమావేశమై మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితుల్లో తమ పరిసర ప్రాంతాల్లో కొత్తవారు ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రజల సహకారంతోనే నేరాలను నియంత్రవచ్చునని పేర్కొన్నారు. పలువురు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

### ఉక్కు ఉద్యమానికి సీఐటీయూ భెల్ మద్దతు

**అక్కిరెడ్డిపాలెం, జూన్ 9:** స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉక్కు కార్మికులు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలకు సీఐటీయూ భెల్ హెచ్‌పీవీపీ నాయకులు ఆదివారం మద్దతు తెలిపారు. నగరంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షల శిబిరంలో పాల్గొన్న భెల్ సీఐటీయూ నాయకుడు జీటీపీ ప్రకాశ్ మాట్లాడుతూ ఆంధ్రుల హక్కుగా సాధించుకున్న ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ కాకుండా నూతనంగా ఏర్పాటు కానున్న రాష్ట్ర ప్రభుత్వం చూడాలని కోరారు. భెల్ నాయకులు సనపల జగన్నాథరావు, ఎ.అప్పలనారాయణ, కె.నారపరెడ్డి, ఎ.సత్యనారాయణ, జి.అచ్చంనాయుడు, శివరాం, బి.చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

### దివ్యజ్యోతి భవనం నాలుగో అంతస్థు ప్రారంభం

**అగనంపూడి, జూన్ 9:** ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం స్థానిక శాఖ ఆధ్వర్యంలో బీసీ కాలనీలో నిర్మించిన దివ్యజ్యోతి భవనం నాలుగో అంతస్థును ఆదివారం సంస్థ మౌంట్ అబూ ప్రతినిధి వేడీభాయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈశ్వరీయ శిక్షణ కార్యక్రమాలను నిర్వహించేందుకు నిర్మించిన భవనం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు.



ఖాళీగా ఉన్న గోపాలపట్నం ప్రధాన రహదారి

## ఎండ దెబ్బకు నిర్మానుష్యంగా రహదారులు

**గోపాలపట్నం, జూన్ 9:** ఎండ తీవ్రత ఆదివారం మరింత అధికంగా ఉండడంతో రహదారులన్నీ నిర్మానుష్యంగా కనిపించాయి. వాస్తవానికి ఆదివారం బజార్లన్నీ జనాలతో రద్దీగా ఉంటాయి. అయితే ఆదివారం ఉదయం నుంచే భానుడు ప్రతాపం చూపడంతో ఉదయం తొమ్మిది గంటల తర్వాత నుంచి రోడ్లన్నీ జనసందడి లేక ఖాళీగా దర్శనమిచ్చాయి. ఎండ దెబ్బకు ఫుట్‌పాత్ వ్యాపారులు కూడా లేకపోవడంతో నిత్యం రద్దీగా ఉండే గోపాలపట్నం ప్రధాన రహదారి బోసిపోయింది. సాయంత్రం ఆరు గంటల తర్వాత నుంచి వ్యాపారాలు కాస్త ఊపందుకున్నాయి.

## ఇళ్లు కేటాయించాలని రైతుల ఆందోళన



నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు

**విశాఖపట్నం , జూన్ 9 :** తమ వద్ద భూములు తీసుకుని, ఇళ్లు కేటాయిస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు అన్యాయం చేస్తుందని బక్కన్నపాలెం, కొమ్మాది, రేవళ్లపాలెం గ్రామాల రైతులు ఆదివారం ఆందోళన చేపట్టారు. 2014లో వచ్చిన హుద్‌హుద్ తుపాను బాధితుల కోసం సినిమా పరిశ్రమ ఆధ్వర్యంలో ఆరో వార్డులోని నవోదయ విద్యాలయం వెనుక ఇళ్లు నిర్మించారు. అందుకు అవసరమైన స్థలాన్ని ఆయా గ్రామాల రైతుల నుంచి సేకరించారు. ఆ సమయంలో రైతులు తమకు కూడా ఇళ్లు కేటాయించాలని అధికారులను, నాయకులను కోరారు. ఈ నేపథ్యంలో ఆదివారం కొంతమంది ఆ ఇళ్లను తమకు కేటాయించారని వాటిలో దిగడానికి అక్కడికి చేరుకోవడంతో భూములు కోల్పోయిన రైతులు అక్కడికి చేరుకుని వారిని అడ్డగించి, గేట్లకు తాళాలు వేశారు. దీంతో రైతులకు, ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారికి స్వల్ప వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడంతో హౌసింగ్ ఈఈ విజయలక్ష్మి పీఎం పాలెం పోలీసులతో కలిసి అక్కడికి చేరుకున్నారు. ఈ సందర్భంగా హౌసింగ్ ఈఈ మాట్లాడుతూ బయట వారికి 151 ఇళ్లు కేటాయించామని, ఇంకా 150 ఇళ్లు ఉన్నాయని చెప్పారు. వాటిని రైతులకు ఇస్తామని నచ్చజెప్పారు. రైతులు మాట్లాడుతూ ఇప్పటికే చాలాసార్లు మోసపోయామని, ఈసారి తమకు ఇళ్లు ఇచ్చే వరకూ కదిలేది లేదని స్పష్టం చేశారు. సమస్యను ఉన్నతాధికారులు, కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని ఈఈ చెప్పడంతో పీఎం పాలెం సీఐ రామకృష్ణ సమక్షంలో తాళాలు తీసుకుని అప్పటివరకు ఎవరినీ ఇళ్లల్లోకి అనుమతించమని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకుడు పోతిన ఎల్లంనాయుడు, నాగోతి వెంకట్రావు, బంక పోతురాజు, సీపీఎం నాయకులు డి. అప్పలరాజు, ఎం. రమణ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి నాయకుల విజయోత్సవ ర్యాలీ



ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసిన నాయకులు

**మల్కాపురం, జూన్ 9:** సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అధికారంలోకి రావడం, పశ్చిమ ఎమ్మెల్యేగా పి.గణబాబు విజయం సాధించడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు ఆదివారం సాయంత్రం భారీ ర్యాలీ చేపట్టారు. ముందుగా రామకృష్ణాపురంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేశాక పూలమాల వేసి ర్యాలీని ప్రారంభించారు. మల్కాపురం పురవీధుల్లో బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాష్ట్రానికి తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవం తీసుకువస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ 61వ వార్డు అధ్యక్షుడు మజ్జి సోమేష్, తెలుగు మహిళ 61వ వార్డు అధ్యక్షురాలు సర్వసిద్ధి శ్రీలక్ష్మి, టీడీపీ నాయకుడు కాకి పోలిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**పెదగంట్యాడ:** సార్వత్రిక ఎన్నికల్లో కూటమి విజయం సాధించడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ టీడీపీ పెదగంట్యాడ శ్రేణులు ఆదివారం సీతానగరంలోని ఎన్టీఆర్ సెంటర్‌లో సంబరాలు జరుపుకున్నారు. 75వ వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మీబాయి టీడీపీ జెండాను ఆవిష్కరించారు. టీడీపీ 75వ వార్డు అధ్యక్షుడు నమ్మి అప్పారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పులి వెంకటరమణారెడ్డి, నాయకులు మొల్లి రమణబాబు, పెంటారావు, అప్పారావు, ఎస్.ఈశ్వరరావు, ముసలయ్య, విజయారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**సింధియా:** పశ్చిమ ఎమ్మెల్యేగా గణబాబు ఎన్నికవ్వడంతో కూటమి నాయకులు, కార్యకర్తలు ఆదివారం సాయంత్రం మురికివాడల్లో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు సాగుతుందన్నారు.

## గణబాబుకు పలువురి అభినందనలు



గణబాబుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న సింహాచల దేవస్థానం ఈవో శ్రీనివాసమూర్తి

**గోపాలపట్నం, జూన్ 9:** సార్వత్రిక ఎన్నికల్లో పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యేగా విజయం సాధించిన పెతకంశెట్టి గణబాబును ఆదివారం పలువురు ప్రముఖులు అభినందనలు తెలియజేశారు. సింహాచలం దేవస్థానం ఈవో శ్రీనివాసమూర్తి, విమ్స్ డైరెక్టర్ డాక్టర్ రాంబాబు, తదితరులు గణబాబును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

### పంచకర్ల రమేశ్‌బాబుకు..

**అగనంపూడి:** పెందుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో విజయం సాధించిన పంచకర్ల రమేశ్‌బాబుకు ఆదివారం జనసేన పార్టీ 79వ వార్డు నాయకులు అభినందనలు తెలిపారు. 79వ వార్డు నాయకుడు సర్వసిద్ధి సన్యాసిరాజు ఆధ్వర్యంలో పంచకర్లకు గజమాల వేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అలాగే టీడీపీ, బీజేపీ వార్డు నాయకులు పంచకర్లను కలిసి అభినందనలు తెలియజేశారు.

## 15 నుంచి కణితి కొత్తమ్మతల్లి మహోత్సవాలు



ఉత్సవాల పోస్టర్లను ఆవిష్కరిస్తున్న గ్రామ దేవతల కమిటీ సభ్యులు

**కూర్మన్నపాలెం, జూన్ 9:** జీవీఎంసీ 87వ వార్డు పరిధి కణితి కొత్తమ్మతల్లి మహోత్సవాలను ఈ నెల 15 నుంచి 25వ తేదీ వరకు నిర్వహించనున్న నేపథ్యంలో ఆదివారం గ్రామ దేవతల కమిటీ సభ్యులు కరపత్రాలను ఆవిష్కరించారు. ఉత్సవాల్లో భాగంగా 15న ఉజిడి తేవడం, 16న పుట్టబంగారం తెచ్చుకోవడం, 17న ఘటాల ఊరేగింపు, 18 తొలేళ్ల పండుగ, 24, 25న కొత్తమ్మతల్లి ప్రధాన పండుగలను వైభవంగా నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎస్ఎస్ విజయరామరాజు, ప్రగడ వేణుబాబు, సూరిశెట్టి పెంటారావు, పి.శ్రీనివాస్, డి.దానప్పలు, పి.శంకరరావు, జి.సన్యాసినాయుడు, కేవీ నారాయణ, సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## మురళీనగర్‌లో అంధకారం



మురళీనగర్ 48ఏ బస్సు రూటులో అంధకారం

**జీవీఎంసీ నిర్లక్ష్యంతో పలు వీధులు, రహదారుల్లో చీకట్లు అలుముకుంటున్నాయి. ప్రధాన రహదారుల్లో సైతం లైట్ల నిర్వహణ అధ్వానంగా ఉంది. దీంతో అంధకారంలోనే జనాలు రాకపోకలు సాగించాల్సి వస్తోంది. మరోవైపు పగటి వేళల్లోనూ పలుచోట్ల వీధి దీపాలు వెలుగుతూ కనిపిస్తున్నాయి. వీటి నిర్వహణ సరిగా లేక ఈ దుస్థితి నెలకొంటోంది. విద్యుత్ వృథా అవుతోంది.**

**మురళీనగర్, జూన్ 9 ;** ప్రధాన రోడ్లలో వీధి దీపాలులేక రాత్రి వేళ రాకపోకలకు ఇబ్బందులు తప్పడం లేదు. మాధవధార అంబేడ్కర్ కాలనీ ఆఖరి బస్టాపు నుంచి మురళీనగర్, మాధవధార పాత ఊరు, ఎన్‌జీసీఓస్ కాలనీ, సీఐఎస్ఎఫ్ క్వార్టర్సు మీదుగా మధుసూదన్‌నగర్, కైలాసపురం, పోర్టు ఆసుపత్రి వరకు ఇదే పరిస్థితి నెలకొంటోంది. రాత్రి వేళ వాహనాలు అతి సమీపంలోకి వచ్చే వరకు గుర్తించడం కష్టంగా మారుతోంది. సీఐఎస్ఎఫ్ క్వార్టర్సు వద్ద మలుపు తిరిగి పోర్టు క్వార్టర్సుకు చేరే దారిలోనూ కటిక చీకటి వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. జీవీఎంసీ వీధి లైట్ల నిర్వహణ వ్యవస్థ గాడి తప్పడంతో ఈ దుస్థితి నెలకొంటోంది. కాలనీల్లో వెలగని దీపాల వల్ల అంధకారం అలుముకుంటోంది. మాధవధార నాలుగురోడ్ల జంక్షన్, సెక్టరు-8 మురళీనగర్ నాలుగు రోడ్ల జంక్షన్ సహా పార్కుల వద్ద కూడా వెలుగు లేక పాదచారులు, వాహనదారులు సమస్య ఎదుర్కొంటున్నారు. ఇకనైనా జీవీఎంసీ వీధి లైట్ల నిర్వహణ వ్యవస్థను గాడిలో పెట్టాలని వాహనదారులు, నివాసితులు కోరుతున్నారు.

# ప్రధాన రహదారుల్లో చీకట్లు

» పూర్ణామార్కెట్ రోడ్డులో పదిరోజులుగా వెలగని వీధి దీపాలు

**పూర్ణామార్కెట్, జూన్ 9:** పూర్ణామార్కెట్ నుంచి దుర్గాలమ్మ గుడి వైపు మార్గంలో చీకట్లు కమ్ముకున్నాయి. గత పదిరోజులుగా వీధి లైట్లు వెలగడంలేదు. పార్కింగ్ స్థలాల్లో కొనుగోలుదారులు నడిచివెళ్లేందుకు కూడా ఇబ్బందులు పడుతున్నారు. వ్యాపారుల దుకాణాల దీపాల వెలుగులో పాదచారులు, స్థానికులు రాకపోకలు సాగిస్తున్నారు. రాత్రి 10 తర్వాత దుకాణాలు మూసివేయడంతో పరిసరాలన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఈమార్గంలో చీకటితోపాటు కుక్కల భయంతో జనం వణికి పోతున్నారు. స్థానిక కార్పొరేటర్, జీవీఎంసీ అధికారుల ఈ విషయం పట్టించుకోవడంపై స్థానికులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. వన్‌టౌన్ పరిధిలో అనేక వార్డుల్లో వీధి దీపాలు వెలగడంలేదు. దీనికితోడు ఉదయం పూట కొన్ని పలుచోట్ల వీధి లైట్లు వెలుగుతుండడం విశేషం. ఇకనైనా వీధి దీపాలు సక్రమంగా వెలిగేలా జీవీఎంసీ అధికారులు చర్యలు తీసుకోవాలని జనాలు కోరుతున్నారు.



దుర్గాలమ్మ గుడి వద్ద వెలగని వీధి లైట్లు

## పట్టపగలు విద్యుత్ వెలుగులు

» గ్రేటర్ 45, 47వ వార్డుల పరిధిలో నిర్లక్ష్యం

**అక్కయ్యపాలెం, జూన్ 9:** గ్రేటర్ 45, 47వ వార్డుల పరిధిలోని సాలిగ్రామపురం, స్వీపర్స్ క్వార్టర్స్‌లో కొద్దిరోజులుగా వీధి దీపాలు రాత్రి, పగలు అనే తేడా లేకుండా వెలుగుతూనే ఉన్నాయి. విద్యుత్‌శాఖ సిబ్బంది వీధి దీపాలను సాయంత్రం సమయంలో వేసి మరుసటి రోజు ఉదయాన్ని ఆఫ్ చేయాలి. కానీ వారు అలా చేయకపోవడంతో విద్యుత్ వృథా అవు తోంది. దీని వల్ల ఒక్కోసారి సాయంత్రం వీధిలైట్లు సక్రమంగా వెలిగించక ఆయా ప్రాంతాల్లో చీకటి అలుముకుంటోంది. ఫలితంగా రాకపోకలు సా గించే స్థానికులు, వాహనచోదకులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు. స్వీపర్స్ క్వార్టర్స్ ప్రాంతంలోని సులాభ్ కాంప్లెక్స్ పక్కన ఉన్న హైమాస్ట్ రింగ్ లైట్లలో ఒక్కటి మాత్రమే వెలుగుతుండగా, మిగతా మూడు లైట్లు కూడా వెలగడం లేదు. విద్యుత్‌శాఖాధికారులు స్పందించి విద్యుత్ వృథా కాకుండా పట్టపగలు వెలుగుతున్న వీధి దీపాలను ఉదయం పూట ఆఫ్ చేయాలని స్థానికులు కోరుతున్నారు.



సాలిగ్రామపురంలోని వెలుగుతున్న లైట్



స్వీపర్స్ క్వార్టర్స్ ప్రాంతంలో...

## అయ్యన్నకు శుభాకాంక్షలు తెలిపిన నేతలు

**జ్ఞానాపురం, జూన్ 9 :** టీడీపీ సీనియర్ నాయకుడు, నర్సీపట్నం ఎమ్మెల్యే చింతకాయల అయ్యన్నపాత్రుడును 34 వ వార్డు టీడీపీ సీనియర్ నాయకులు వాసుపల్లి రామ్‌కుమార్, దర్శన్ సత్యనారాయణ, తాతారావు, బి.అప్పారావు తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



అయ్యన్న పాత్రుడుతో 34 వార్డు నాయకులు

## నేడు ఎంపీ శ్రీభరత్ రాక

**డాబాగార్డెన్స్, జూన్ 9:** విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్ సోమవారం నగరానికి రానున్నారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 వరకు స్థానిక ఎంవీపీలోని తన కార్యాలయంలో టీడీపీ కార్యకర్తలు, అభిమానులకు అందుబాటులో ఉంటారు.

## బాలికను కాపాడిన లైఫ్ గార్డులు

**మహారాణిపేట, జూన్ 9:** సముద్రంలో మునిగిపోతున్న బాలికను లైఫ్‌గార్డులు రక్షించారు. జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ తెలిపిన వివరాలివి.. ఆదివారం రామ్‌నగర్ ప్రాంతానికి చెం దిన సుధ (16) ఆర్‌కే బీచ్‌కు కుటుంబ సభ్యులతో వెళ్లింది. ఆట విడుపుగా సముద్రంలో స్నా నానికి దిగిన ఆమె అలల తాకిడికి లోనికి వెళ్లిపోయింది. దీంతో కుటుంబ సభ్యులు వేసిన కేకలకు జీవీఎంసీ లైఫ్‌గార్డులు ఆనంద్, వాసు, అచ్చన్నవెంటనే సముద్రంలోకి వెళ్లి బాలికను రక్షించి ఒడ్డుకు తీసుకువచ్చారు.



కాపాడిన బాలికతో లైఫ్ గార్డులు

## షాదీఖానాలో మెగా జాబ్‌మేళా

**అక్కయ్యపాలెం, జూన్ 9:** అసోసియేషన్ ఆఫ్ ముస్లిం ప్రొఫెషనల్స్, విశాఖ ముస్లింఎడ్యుకేషనల్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ వెల్ఫేర్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో అబిద్‌నగర్‌లోని షాదీఖానాలో జాబ్ మేళా నిర్వహించారు. సుమారు 350 మందికి పైగాఅభ్యర్థులు పాల్గొనగా, 190 మంది ఉద్యోగాలు పొందారు. సొసైటీ అధ్యక్షుడు రహమతుల్లాహ్ బేగ్, ఎం.రజాక్, అహ్మద్ అలీ తదితరులున్నారు.

## ఆటలతో ఆరోగ్యకర జీవనం



క్రికెట్ మ్యాచ్‌లో విశాల్ గున్నీ, చార్టెడ్ అకౌంటెంట్స్, డాక్టర్స్ తదితరులు

**డాబాగార్డెన్స్, జూన్ 9:** ప్రతీ ఒక్కరూ ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యమివ్వాలని విశాఖ రేంజ్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ (డీఐజీ) విశాల్ గున్నీ అన్నారు. ఆదివారంబీఎంసీసీ బిగ్ మ్యాన్ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో వాల్తేరు గ్రౌండ్‌లో నిర్వహించి బీఎంసీఎల్ క్రికెట్ లీగ్ 1 పోటీలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో పాల్గొనేందుకు వయస్సుతో సంబంధం లేదన్నారు. ఆరు జట్లుగా చార్టెడ్ అకౌంటెట్స్‌కు చెందిన వారంతా ఈ పోటీలో పాల్గొనడం స్ఫూర్తిదాయకమన్నారు. బిగ్‌మ్యాన్ క్లబ్ అధ్యక్షులు సీఏ తేజ ఎస్.ఎస్.ఆర్, కార్యదర్శి డా.సప్ప నరేష్ మాట్లాడుతూ నిత్యం పనిఒత్తిడితో ఉన్న వారికి ఆటలతో ఉపశమనం కలుగుతుందన్నారు.కార్యక్రమంలో బిగ్‌మ్యాన్ క్రికెట్ లీగ్ ఛైర్మన్ డీఎస్ఆర్ పాల్గొన్నారు. అనంతరం విశాల్‌గున్నీ కాసేపు క్రికెట్ ఆడుతూ ఉత్సాహపరిచారు.

## పాపా హోంకు కంప్యూటర్ల వితరణ





కంప్యూటర్లు అందిస్తున్న రోటరీ ప్రతినిధులు

**సీతమ్మధార, జూన్ 9:** సీతమ్మధార మారుతీనగర్‌లోని పాపాహోం బాలికల వసతి గృహంలో రోటరీ క్లబ్ విశాఖ పోర్ట్ సిటీ కమిటీ వారి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ కేన్సర్ ఆసుపత్రి సీఎస్ఆర్ నిధుల ద్వారా రెండు కంప్యూటర్లను రోటరీక్లబ్ గవర్నర్ ఆర్‌వీ సుబ్బారావు అందచేశారు. రోటరీ క్లబ్ విశాఖ పోర్ట్ సిటీ అధ్యక్షుడు ఆర్ రామకృష్ణారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ వి. మురళీకృష్ణ, క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ డీవీ వర్మ, కార్యదర్శి ఎస్ఎస్ఎన్ రాజు, కోశాధికారి కేవీ రమణ, పాపాహోమ్ అధ్యక్షులు డి.సూర్యప్రకాశరావు, కార్యదర్శి ప్రకాశరావు, రమేష్ చంద్ర జైన్, పి.వెంకటేశ్వరరావు, ఎంపీ రాజశేఖర్, ఎంవీవీ సత్యనారాయణ పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**అక్కయ్యపాలెం, జూన్ 9 :** నిర్వహణ పనులు చేపడుతున్నందున సోమవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీఈపీడీసీఎల్ ఈఈ బి.సింహాచలం నాయుడు తెలిపారు. నరసింహనగర్, రైతుబజారు, రవీంద్ర హాస్పిటల్ ఏరియా, ఫుడెక్స్ రోడ్డు, బీఎస్ లే అవుట్, ఈటర్ స్టాప్ రెస్టారెంట్ ప్రాంతాల్లో వినియోగదారులు సహకరించాలని కోరారు.

## 12న రామోజీరావు సంతాపసభ

**డాబాగార్డెన్స్, జూన్ 9:** ఈనాడు గ్రూప్ సంస్థల ఛైర్మన్ రామోజీరావు మృతిపై సంతాప సభను ఈ నెల 12న బుధవారం సాయంత్రం నిర్వహించనున్నట్లు వీఎఫ్ఎస్ కార్యదర్శి ప్రకాశరావు తెలిపారు. విశాఖ పౌరగ్రంథాలయంలో నిర్వహించనున్న కార్యక్రమంలో రామోజీరావు సినీ నిర్మాతగా సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వంలో రూపుదిద్దుకున్న మయూరి తెలుగు సినిమాను ఉచితంగా ప్రదర్శిస్తున్నామన్నారు.



మాటాడుతున్న జనసేన ఇన్‌చార్జి ఉషాకిరణ్



వంశీకృష్ణను సత్కరిస్తున్న పూర్ణామార్కెట్ వ్యాపార సంఘం ప్రతినిధులు

# కూటమి శ్రేణుల విజయోత్సవాలు

**అక్కయ్యపాలెం, జూన్ 9:** జనసేన పార్టీ ఘన విజయం సాధించడంతో 43వ వార్డు అధ్యక్షురాలు గారపాటి లక్ష్మి ఆధ్వర్యంలో విజయోత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఉత్తర నియోజకవర్గ ఇన్‌చార్జి పసుపులేటి ఉషాకిరణ్ హాజరై కేక్ కట్ చేసి పార్టీ అధినేత పవన్ కల్యాణ్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనసేన పార్టీ శతశాతం స్ట్రైక్ రేట్‌తో ప్రభంజనం సృష్టించిందని చెప్పారు. వైసీపీ విముక్తి ఆంధ్రప్రదేశ్ కావాలని పవన్ కల్యాణ్ అనుకున్నారని, అది నెరవేరిందనని తెలిపారు. రానున్న రోజుల్లో వి శాఖ విశ్వనగరంగా ఆవిర్భవిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నీరుకొండ దివాకర్, బండి కన్నా, మాణిక్యాలరావు, దామోదర్, భాస్కర్ పాల్గొన్నారు.

**మోదీ ప్రమాణ స్వీకారం సందర్భంగా...**

భారత ప్రధానిగా మూడోసారి నరేంద్ర మోదీ ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా ఎనభై అడుగుల రోడ్డులో 26వ వార్డు బీజేపీ అధ్యక్షుడు కేవీ కుమార్ ఆధ్వర్యంలో టీడీపీ, బీజేపీ నాయకులు ఆదివారం రాత్రి సంబరాలు జరిపారు. ఈ మేరకు వారు స్వీట్లు పంచారు. నాయకులు బొడ్డేటి రవికుమార్, పద్మ, కాళ్ల శ్రీని వాస్, సతీష్ గార ఈశ్వరరావు, జగన్నాథరావు, గురుగోవింద్ పాల్గొన్నారు.

**పూర్ణామార్కెట్ ప్రక్షాళనకు చర్యలు: వంశీకృష్ణ**



మిఠాయిలు తినిపించుకుంటున్న బీజేపీ నాయకులు

**పూర్ణామార్కెట్:** పూర్ణామార్కెట్ ప్రక్షాళనకు చర్యలు తీసుకుంటానని దక్షిణ ఎమ్మెల్యేగా గెలుపొందిన వంశీకృష్ణశ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం పూర్ణామార్కెట్ వరసిద్ధి వినాయక వర్తక సంఘం కార్యదర్శి గంగాడ గోవింద్, వ్యాపారులు వంశీ కృష్ణను కలసి ఎన్నికల్లో ఘన విజయం సాధించినందుకు పుష్ప గుచ్ఛమిచ్చి అభినందించారు. రోడ్డు విస్తరణతో దుకాణాలు కోల్పోయిన వారికి తగిన న్యాయం చేయాలని వర్తక సంఘం కార్యదర్శి గోవింద్ విన్నవించారు. మార్కెట్ వెలుపల అనధికార వ్యాపారాలను కట్టడి చేయాలని కోరారు. దీనిపై స్పందించిన వంశీకృష్ణ త్వరలోనే చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

## పార్కులో అభివృద్ధి పనులు



వాకింగ్ ట్రాక్ పనులు పర్యవేక్షిస్తున్న పార్కు అధ్యక్షుడు వరప్రసాద్

**మాధవధార, జూన్ 9;** స్థానిక వైశాఖీ స్పోర్ట్సు పార్కులో ఆధునికీకరణ పనులు ఆరంభించారు. రోజు ఉదయం సాయంత్రం వేళల్లో వచ్చేవారికి వాకింగ్ ట్రాక్‌ను మరింత అనువుగా పార్కు అధ్యక్షులు సనపల.వరప్రసాద్ ఆధ్వర్యంలో పనులు నిర్వహిస్తున్నారు. పార్కు సభ్యులతో పాటు పరిసర వాసులు ఆహ్లాదం, ఆరోగ్య సాధనకు ఉపకరించే పరికరాలతో పాటు స్కేటింగ్ పార్కు, స్విమ్మింగ్ పూల్ తదితర వసతులు కల్పించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## అండర్- 19 క్రికెట్‌లో విశాఖ ఘన విజయం

**విశాఖపట్నం (స్పోర్ట్సు), జూన్ 9:** నార్త్‌జోన్ అంతర్ జిల్లా అండర్-19 మహిళల క్రికెట్ టోర్నీలో భాగంగా ఆదివారం జరిగిన మ్యాచ్‌లో విశాఖ జట్టు 167 పరుగుల భారీ తేడాతో శ్రీకాకుళంపై ఘన విజయం సాధించింది. డాక్టర్ వీవీజీ రాజు ఏసీఏ స్పోర్ట్సు కాంప్లెక్స్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన విశాఖ నిర్ణీత 50 ఓవర్లలో తొమ్మిది వికెట్లకు 311 పరుగుల భారీ స్కోరు చేసింది. ఓపెనర్ షాజహాన్ బేగం (118), మిడిల్ ఆర్డర్ సీహెచ్.తమన్నా (109) సెంచరీలతో విరుచుకుపడ్డారు. శ్రీకాకుళం బౌలర్లలో ఎం.భానుమతి మూడు వికెట్లు తీయగా కుముదిని, వనజాక్షి చెరో రెండు వికెట్లు తీశారు. లక్ష్య ఛేదనలో శ్రీకాకుళం నిర్ణీత 50 ఓవర్లలో నాలుగు వికెట్లకు 144 పరుగులు చేసి ఓటమి పాలైంది. జట్టులో జాహ్నవి (37), శిరీష (27), సోధిత (21) రాణించారు. విశాఖ బౌలర్ పి.వైష్ణవి రెండు వికెట్లు పడగొట్టారు.

## కొంపముంచిన విద్యా దీవెన!

1వ పేజీ తరువాయి

ఇబ్బందులకు గురిచేసిందని, వారంతా వాపోతున్నారు.

**రిలీవ్ అయిన విద్యార్థులు..**

ఈ విద్యా సంవత్సరంలో ఇంజనీరింగ్ ఫైనలియర్ విద్యార్థులకు మార్చి-ఏప్రిల్ మధ్య జరిగిన ఎనిమిదో సెమిస్టర్ ఫలితాలు విడుదలయ్యాయి. చాలామంది క్యాంపస్ ఇంటర్వ్యూల్లో ఉద్యోగాలకు ఎంపికయ్యారు. వారికి సర్టిఫికెట్లు అవసరం కావడంతో కాలేజీలకు వెళుతున్నారు. అయితే ఫీజులు చెల్లిస్తేనే సర్టిఫికెట్లు ఇస్తామని యాజమాన్యాలు తెగేసి చెబుతున్నాయి. ప్రభుత్వం నిధులు విడుదల చేయలేదని, రాగానే ఇస్తామని చెప్పినా ససేమిరా అంటున్నాయి. దీంతో అప్పులు చేసి, కట్టాల్సిన పరిస్థితి నెలకొందని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. జిల్లాలో ఇలా ఫీజు చెల్లించాల్సిన విద్యార్థులు సుమారు ఏడు వేల మంది వరకు ఉంటారని చెబుతున్నారు.

**మూడు విడతల మాటేమిటో?**

ప్రభుత్వం 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి విద్యా దీవెన మొత్తాన్ని ఒకసారి మాత్రమే విడుదల చేసింది. మిగిలిన మూడు విడతలు పెండింగ్‌లో పెట్టింది. ప్రస్తుతం ప్రభుత్వం మారింది. దీంతో నిధుల విడుదలపై అనుమానాలు రేకెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో మొత్తం ఫీజులు చెల్లిస్తేనే సర్టిఫికెట్లు ఇస్తామని కళాశాలల యాజమాన్యాలు స్పష్టం చేస్తున్నాయి.

## ఐదేళ్లు పోస్టింగ్ ఇవ్వకుండా కక్ష!

1వ పేజీ తరువాయి

వర్గానికి చెందిన అధికారులు, ఉద్యోగులంతా టీడీపీకి సానుభూతిపరులని, తమకు శత్రువులు అన్నట్టుగా వ్యవహరించారు. అలాంటి వారిని గుర్తించి ఎక్కడా పోస్టింగ్ ఇవ్వకుండా మానసిక క్షోభ అనుభవించేలా చేశారు. పోలీస్ శాఖలో రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 20 మంది సర్కిల్ ఇన్‌స్పెక్టర్లను ఇలా ఉన్నతాధికారులు ఇబ్బందిపెట్టారు. విశాఖ రేంజ్‌లో ఒక సీఐకు ఐదేళ్లపాటు పోస్టింగ్ ఇవ్వకుండా రేంజ్ కార్యాలయంలోనే పడివుండేలా చేశారు. కొంతకాలంపాటు వీఆర్‌లో ఉంచి జీతం కూడా ఇవ్వలేదు. తర్వాత ఇంటెలిజెన్స్‌కు డిప్యుటేషన్‌పై పంపినప్పటికీ ఒక్కరోజు కూడా అక్కడ డ్యూటీ చేయనీయకుండానే రేంజ్ కార్యాలయానికి తిరిగి అటాచ్‌మెంట్ చేశారు. రాష్ట్రంలో కొంతమంది సీఐలకు మూడున్నరేళ్లు నుంచి అలాంటి పరిస్థితే కల్పించారు. సీఐలకు తప్పనిసరిగా ఎక్కడో ఒకచోట పోస్టింగ్ లేదా డిప్యుటేషన్ ఇవ్వాలి. వారంతా డిప్యుటేషన్‌పై సీఐడీ, ఇంటెలిజెన్స్, విజిలెన్స్ విభాగాలకు వెళ్లేందుకు ఉన్నతాధికారులకు అర్జీలు పెట్టుకున్నారు. అయితే అప్పటి పోలీస్ ఉన్నతాధికారులు అలాంటి వారందరికీ ఇంటెలిజెన్స్, సీఐడీలో డిప్యుటేషన్ ఇచ్చినప్పటికీ, ఆయాచోట్ల జాయినింగ్ రిపోర్టు ఇవ్వడానికి వెళ్లినప్పుడే తిరిగి రేంజ్ కార్యాలయాలకు అటాచ్‌మెంట్ ఇస్తూ ఆదేశాలు ఇచ్చేవారు. వారంతా ప్రతిరోజూ ఉదయం డీఐజీ కార్యాలయం/రేంజ్ కార్యాలయానికి తమ సొంత వాహనంపై వెళ్లి.. సాయంత్రం వరకూ ఉండి తిరిగి ఇంటికి వెళ్లిపోయేవారు. ఏ పనిలేదుకదా అని మధ్యలో ఇంటికి వెళ్లి వద్దామనుకుంటే ఉన్నతాధికారుల అనుమతి తీసుకోవాల్సిందే. అలాకాకుండా బయటకు వెళితే మాత్రం శాఖాపరమైన చర్యలకు గురికావాల్సి ఉంటుంది. రేంజ్ కార్యాలయంలోని అధికారులు ఏ బాధ్యత అప్పగిస్తే అది చేయాల్సి ఉంటుంది. ఎక్కడైనా బందోబస్తుకు వెళ్లాలని చెప్పినా, ఒక కానిస్టేబుల్‌స్థాయి ఉద్యోగి చేయాల్సిన పని చేయాలని చెప్పినా సరే ఎదురు సమాధానం చెప్పకుండా చేయాల్సిన పరిస్థితి కల్పించి ఇబ్బంది పెట్టారు. ఇప్పుడు ఇలాంటివారందరూ కొత్త ప్రభుత్వం రావడంతో ఊపిరి పీల్చుకుంటున్నారు. తమకు ఎక్కడోచోట పోస్టింగ్‌లు లభిస్తాయని ఆశాభావంతో ఉన్నారు.

## జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో మెరిశారు

1వ పేజీ తరువాయి

చదువుకుంటున్న ముగ్గురు విద్యార్థులు జాతీయస్థాయి ఓపెన్ కేటగిరీలో, 500 లోపు ఎనిమిది మంది, మొత్తంగా 1000లోపు 50 మంది వరకు ర్యాంకులు సాధించారు. అందిన వివరాల మేరకు ఐఐటీ/ తత్సమాన విద్యా సంస్థల్లో సుమారు 500 మందికిపైగా సీట్లు పొందే స్థాయిలో ర్యాంకులు సాధించారు.



# జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో శ్రీచైతన్య హవా

**మద్దిలపాలెం, జూన్ 9 :** జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో శ్రీచైతన్య విద్యా సంస్థల విద్యార్థులు తమ హవా కొనసాగించారు. ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన వారు ఆదివారం విడుదలైన జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లోనూ మెరిశారు. వందలోపు ఒకరు, వెయ్యిలోపు 12 మంది ర్యాంకులు సాధించి, సత్తా చాటారు. ఎస్. జ్యోతిరాదిత్య 55, సీహెచ్ చక్రధర్ 112, ఎం. సాయిశివలోహన్ 165, రెడ్డి అనిల్ 185, ఐ. రాజేష్ 206, ఎం.మణికంఠ పృథ్వీరాజ్ 235, డి. శ్రీనిధి 326, ఎ. సాత్విక్ 399, టి. దీరజేశ్వర్ 693, బి.తన్మయ్ 779, హర్ష వర్ధన్ 780, రామలింగంనాయుడు 803, జయవర్ధన్ 879వ ర్యాంకు సాధించారు. విద్యార్థులను విద్యా సంస్థల ఏజీఎం కేవీ రమణ అభినందించారు.



ర్యాంకులు సాధించిన విద్యార్థులతో ఏజీఎం రమణ

# జేఈఈలో ఫిట్జీ విద్యార్థుల విజయదుందుభి

**సీతమ్మధార, జూన్ 9:** ఐఐటీ జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు సంబంధించి ఆదివారం వెలువడిన ఫలితాల్లో ఫిట్జీ విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించారు. మొదటి పది ఆల్ ఇండియా ర్యాంకుల్లో ఈ కళాశాల విద్యార్థులు నాలుగు కైవసం చేసుకున్నారు. వేదా లాహోటి 1వ ర్యాంకు, ఆదిత్య 2వ ర్యాంకు, రాజదీప్ మిశ్రా 6వ ర్యాంకు, కె.తేజేశ్వర్ ఐ ఆర్ 8వ ర్యాంకు ఓ పెన్ కేటగిరిలో సాధించారు. ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరిలో ఫిట్జీ వైజాగ్ విద్యార్థులు.. శ్రీరామవెంకటకృష్ణ 717వ ర్యాంక్, డీఎస్ఎస్ఎస్ అరవింద్ 2232వ ర్యాంకు, కృష్ణ శ్రీకరరెడ్డి 2244వ ర్యాంక్, సాయి సంజయ్ 2448వ ర్యాంక్, జి. పార్థవ్ చంద్ర ఆదిత్య 2914వ ర్యాంక్, ఎల్. సాయి వెంకట కార్తీక్ 3064వ ర్యాంక్, హంసిని కానూరి 3621వ ర్యాంక్, నిఖిలేష్ కిరిటీ 3944వ ర్యాంక్, యోగాదిత్య జి 4836వ ర్యాంక్‌ను పొందారు. మొత్తం 227 మంది విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షకు హాజరుకాగా, 194 మంది విద్యార్థులు వివిధ ఐఐటీలలో సీటు పొందే ర్యాంకులను సాధించారు. ఈ సందర్భంగా మేనేజింగ్ పార్ట్‌నర్ పెండేల మస్తాన్‌రావు మట్లాడుతూ... ఈ విజయానికి కారణమైన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, అధ్యాపకులను అభినందించారు.



ర్యాంకులు సాధించిన విద్యార్థులతో అధ్యాపకులు

## నారాయణ విద్యార్థుల ప్రభంజనం





విద్యార్థులతో డీజీఎం హనుమంతరావు, డీన్ రామలింగేశ్వరరావు

**సిరిపురం, జూన్ 9 :** జేఈఈ అడ్వాన్స్‌డ్ 2024 ఫలితాల్లో నారాయణ విద్యా సంస్థలు మరోసారి విజయ కేతనం ఎగురవేసినట్టు ఆ సంస్థ డీజీఎం హనుమంతరావు, డీన్ జి. రామలింగేశ్వరరావు తెలిపారు. ఆదివారం వారు తమ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. జేఈఈ అడ్వాన్స్‌డ్ ఆలిండియా ఫలితాల్లో వివిధ కేటగిరీల్లో 1, 4, 5, 37, 74, 75, 77, 81, 88, 96 ర్యాంకులతో పాటు 1000 లోపు ర్యాంకులను విశాఖపట్నం నారాయణ విద్యార్థులు ఓపెన్ కేటగిరీలో సాధించారని చెప్పారు. మచ్చ బాలాదిత్య 11వ ర్యాంకు, మజ్జి రిషి వర్ధన్ 59, యలమంచిలి హర్షవర్ధన్ 170, బంకూరు భరత్‌కుమార్ 516, అల్లు హేమంత్ 521, పువ్వల రేవంత్ సాయి 535, చింటు సతీష్‌కుమార్ 637, మరడన భాను ప్రకాశ్ 703, దాకి మాధవరావు 889, ఉత్తరవల్లి ఆర్యవర్ధననాయుడు 962, పిల్లా సుజ్ఞననారాయణ 996వ ర్యాంకు సాధించినట్టు తెలిపారు. అలాగే వెయ్యిలోపు ర్యాంకులు 11 మందికి వచ్చాయన్నారు. విద్యార్థులు ర్యాంకుల సాధనలోఅధ్యాపకుల కృషి ఎంతో ఉందని కొనియాడారు. అనంతరం ర్యాంకుల సాధించిన విద్యార్థులను డీజీఎం, డీన్, ప్రిన్సిపాళ్లు అభినందించారు.



## అప్పన్నకు స్వర్ణ పుష్పార్చన

**సింహాచలం, జూన్ 9 :** వరాహలక్ష్మీనృసింహస్వామికి అర్జిత సేవల్లో భాగంగా ఆదివారం స్వర్ణ పుష్పార్చన వైభవంగా నిర్వహించారు. వేకువజామున సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపి ప్రభాతారాధనలు పూర్తి చేశారు. ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని భూదేవి, నీలాదేవి సహా ప్రత్యేక వేదికపై అధిష్ఠంపజేశారు. ఏఈఓ ఆనందకుమార్ సమక్షంలో పద్మనిధి నుంచి స్వర్ణ పుష్పాలు తీసిన ప్రధానార్చకుడు గొడవర్తి శ్రీనివాసాచార్యులు భక్తులతో స్పృశింపజేసి బేడా మండప ప్రదక్షిణ చేశారు. భక్తుల గోత్రనామాలతో సంకల్పించి విశ్వక్సేనారాధన పుణ్యాహవచనములు చేసి షోడశోపచారాలు సమర్పించారు.అనంతరం నృసింహ అష్టోత్తర శతనామావళి పఠిస్తూ ప్రతి నామానికి ఒకటి చొప్పున స్వర్ణ పుష్పాలతో పూజ చేశారు.తరువాత అదే వేదికపై నిత్య కల్యాణం నిర్వహించారు. మంత్రపుష్పం, కర్పూర నీరాజనాలిచ్చిన తరువాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

## డివైడర్ల తొలగింపుపై ఎమ్మెల్యే హర్షం

**విశాఖపట్నం, జూన్ 9 (ఆంధ్రజ్యోతి) :** సిరిపురం రోడ్ టైకూన్ జంక్షన్‌లో వాహనదారులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన డివైడర్లను తొలగించడంపై తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ఆదివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఓట్ల లెక్కింపు తరువాత డివైడర్లు తొలగించాలన్న వినతికి స్పందించిన నగర సీపీకి ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల సమయంలో టైకూన్ హోటల్ పరిసరాల్లో నివాసితులంతా డివైడర్లు తొలగించాలని కోరినపుడు వారికి హామీ ఇచ్చానన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఒక వ్యక్తి భవనానికి వాస్తు పేరిట డివైడర్లు ఏర్పాటు చేశారని, తాజా ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించడంతో వాటిని తొలగించామన్నారు.

## కూటమి పాలనలో అన్ని వర్గాలకు న్యాయం

**మద్దిలపాలెం, జూన్ 9 :** కూటమి పాలనలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని దక్షిణ నియోజకవర్గం జనసేన పార్టీ విజేత వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ఆయన శివాజీపాలెంలోని తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయకుండానే రాష్ట్ర ప్రజలను పీడించే చెత్త పన్నును రద్దు చేయడం గర్వించదగ్గ విషయమన్నారు. వైసీపీ హయాంలో జీవీఎంసీ కౌన్సిల్ చెత్త పన్ను అమలుపై అడ్డగోలుగా ఆమోదం తెలిపిందన్నారు. దీనివల్ల నగర ప్రజలపై ఏటా రూ.180 కోట్ల భారం పడిందన్నారు. చెత్త పన్ను రద్దుతో ప్రజల్లో ఆనందం వ్యక్తమవుతుందని చెప్పారు. మద్యం విధానానికి కూడా చెక్ పెట్టి అందరికీ ఆమోదయోగ్యమైన విధానాన్ని తీసుకువస్తామని తెలిపారు. మాజీ ఎంపీ ఎంవీవీ కోసం మూసివేసిన టైకూన్ జంక్షన్‌ను తెరిచిన నగర పోలీస్ కమిషనర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఎంవీవీ అక్రమాలకు టైకూన్ కూడలి నుంచే మార్పు ప్రారంభమైందన్నారు. అధికారం అడ్డం పెట్టుకుని ఎంవీవీ దోచుకున్నదంతా కక్కిస్తామని హెచ్చరించారు.

## విద్యార్థినికి ఆర్థిక సహాయం

**భీమునిపట్నం, జూన్ 9 :** ఈఏడాది పదో తరగతి పరీక్షల్లో రాష్ట్రస్థాయిలో నాల్గవ ర్యాంక్ సాధించిన పట్టణ విద్యార్థిని మైలపల్లి రిషితశ్రీకు స్థానిక సెయింట్ ఆన్స్ స్కూల్‌లో 1972-78 బ్యాచ్ విద్యార్థులు రూ. 31 వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆదివారం రాత్రి మెయిన్ రోడ్‌లో వున్న మునిసిపల్ మాజీ కౌన్సిలర్, రిషితశ్రీ తండ్రి లక్ష్మణరావు స్వగృహంలో వారు కలిసి సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అడిదం సన్యాసిరాజు, లచ్చుబుగత గణపతిరావు, కర్రోతు నాగేంద్రకుమార్, రొబ్బి యేసుభాస్కర్, ప్రసాద్, కట్టమూరి జగదీష్ పాల్గొన్నారు.

## గొల్లలపాలెంలో అన్నదానం

**భీమునిపట్నం (రూరల్), జూన్ 9 :** మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు సతీమణి శారద గొల్లలపాలెంలో ఉన్న లిటిల్ హగ్స్ అనాథ శరణాలయంలో బాలలకు ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గంటా కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సినిమా గైడ్

- **సత్యభామ :** సంగం, ఊర్వశి (కంచరపాలెం), నరసింహ (గోపాలపట్నం), శ్రీకన్య (గాజువాక)
- **మనమే :** జగదాంబ, శ్రీకన్య, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), మినీమోహిని (గాజువాక), శ్రీహరిపురం (ఎస్.వి.సి.లిఖిత)
- **లవ్ మౌలి :** శారద, లక్ష్మీ (గాజువాక)
- **గోల్డ్ నెం.1 :** శ్రీకాంతి
- **గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి :** శరత్, లక్ష్మీకాంత్ (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), సీతారామయ్య (పరవాడ), నటరాజ్-1 (పెందుర్తి), శ్రీరాములమ్మ (తగరపువలస)
- **గం గం గణేశా :** శ్రీవెంకటేశ్వర, సౌజన్య (గోపాలపట్నం), అరుణ (పెదగంట్యాడ), గణేష్ (తగరపువలస)
- **భజే వాయు వేగం :** మెలోడి, శ్రీరామ, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), తాతా (తగరపువలస), నటరాజ్-2 (పెందుర్తి)
- **లవ్‌మీ :** గోకుల్, శ్రీనరసింహ (గోపాలపట్నం), శ్రీకన్య-2 (గాజువాక), సప్తగిరి (తగరపువలస)

## రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 30, టమాటా 46, వంకాయలు (తెలుపు) 20, వంకాయలు (నలుపు) 20, బెండకాయలు 30, పచ్చిమిర్చి 58, కాకరకాయలు 44, బీరకాయలు 46, ఆనపకాయలు 24, కాలీఫ్లవర్ 42, క్యాబేజీ 25, క్యారెట్ 28, దొండకాయలు 22, బంగాళా దుంపలు 29, అరటి కాయ (పె)6, మునక్కాడలు (కిలో) 58, అల్లం (పాతది) 156, బరబటి 40, ముల్లంగి 28, నిమ్మకాయలు (కిలో) 65, గోరుచిక్కుడు 38, దోస కాయలు 20, వెల్లుల్లి (పెద్దవి) 180, కొబ్బరికాయ (పెద్దది) 23, బీన్స్ (పెన్సిల్) 110, పొటల్స్ 38, కీరదోస 28, కాప్సికమ్ 76, పొట్లకాయ (పెద్దది) 20, చేమదుంపలు 44, చిలగడ దుంపలు 36,కంద 64, దేముడు చిక్కుడు 66, కొండఉసిరి 75, కరివేపాకు (కిలో) 35, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాలకూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 40, బూడిద గుమ్మడికాయ 28, కర్రపెండలం 24, మామిడి అల్లం 70, బొప్పాయి 33, జామకాయలు (కిలో) 48.

**కోడిగుడ్లు (నెక్)**

(వంద - రూ.లలో)

| | |
|---|---|
| విశాఖపట్నం | 475 |
| విజయనగరం | 479 |
| శ్రీకాకుళం | 479 |

**చికెన్ ధరలు**

బ్యాగ్

| | |
|---|---|
| రైతు ధర | -- 125 |
| ఫారం ధర | -- 145 |
| విత్ స్కిన్ | -- 260 |
| స్కిన్‌లెస్ | -- 270 |



కర్రల నడుమ మరిడమ్మ



అమ్మవారికి సారె తీసుకువెళుతున్న మహిళలు

# వైభవంగా మరిడమ్మ తల్లి పండగ

**సింహాచలం, జూన్ 9 :** జీవీఎంసీ 98వ వార్డులోని అడివివరం, తదితర ఏడు గ్రామాల ప్రజల ఆరాధ్య దేవత, అప్పన్న సహోదరి మరిడమ్మ తల్లి పండగ ఆదివారం వైభవంగా జరిగింది. అమ్మవారి పూజారి వంశీయులు, మాజీ సర్పంచ్ లండ వెంకటరమణ సారథ్యంలో జరిగిన ఈ పండగకు వేలాది మంది భక్తులు తరలివచ్చారు.తొలుత అడివివరంలోని అమ్మవారి ఆలయం వద్ద పూజలు చేసి గాంధీనగర్‌లోని సతకంపట్టు గుడిలో పసుపు, కుంకుమలతో అర్చనలు చేశారు. అనువంశిక విశ్వబ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన భక్తుడు వేప చెట్టు కర్ర తెచ్చి ఉపవాస దీక్షతో మరిడమ్మ విగ్రహాన్ని తీర్చిదిద్దారు. దాన్ని సతకంపట్టు గుడిలో పైడితల్లెమ్మ వారి పక్కన ఉంచి పూజలు చేశారు. అనంతరం విగ్రహాన్ని డప్పు వాయిద్యాల మధ్య గ్రామీణ యువత కర్రలతో అమ్మవారిని చుట్టుముట్టిన దుష్టశక్తులను తరుముకుంటూ గ్రామ సరిహద్దులో ఉన్న మరిడమ్మ ఆలయానికి చేర్చారు. రెండేళ్లకు ఒకసారి జరిగే ఈ పండగలో భాగంగా అమ్మవారిని పురుషులు కర్రలతో కొట్టుకుంటూ సాగనంపగా ఆడపడుచుగా భావించి మహిళలు చీరలు, పిండి వంటలతో సారె చూపుతారు. ఆలయంలో అమ్మవారి విగ్రహాన్ని తిరిగి ప్రతిష్ఠించడంతో పండగ పూర్తయింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు.

### 18న పైడితల్లమ్మ ఉత్సవం

అడివివరం,తదితర ఏడు గ్రామాల ప్రజల ఆరాధ్య దేవత పైడితల్లమ్మ వార్షిక పండగ ఈనెల 18న జరగనుంది. ఈమేరకు ఆదివారం గ్రామంలో దండోరా వేశారు. అమ్మవారి పూజారి వంశీయులు, అడివివరం గ్రామ మాజీ సర్పంచ్ లండ వెంకటరమణ సారథ్యంలో అమ్మవారిని కొలువులోకి తీసుకువస్తారు. ప్రతిరోజూ సాయంత్రం గ్రామాల్లో జోగి తిరుగుతారు. రాత్రుళ్లు గరగలతో అన్ని ప్రాంతాల్లో తిరువీధి జరుపుతారు. 17న తొలేళ్ల ఉత్సవం, 18న సాయంత్రం అనుపోత్సవం నిర్వహించనున్నారు.

### అనంతవరంలో...

**పద్మనాభం (రూరల్) :** మండలంలో అనంతవరంలో మరిడిమాంబ అమ్మవారి పండగ ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారుజాము నుంచి గ్రామ సమీపంలో ఏడు కళ్లాల వద్ద ఉన్న గుడికి అధిక సంఖ్యలో భక్తులు చేరుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు. అభిషేకాలు జరిపారు. దాతల సహకారంతో మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనంతవరం, పెంట, శిర్లపాలెం, పేకేరు తదితర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



వెలగపూడిని సత్కరిస్తున్న వాకర్స్ అసోసియేషన్ సభ్యులు

## ఎమ్మెల్యే వెలగపూడికి వాకర్స్ సత్కారం

**ఎంవీపీ కాలనీ, జూన్ 9 :** తూర్పు నియోజకవర్గం నుంచి వరుసగా నాలుగోసారి విజయం సాధించిన ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబును శివాజీ పార్కుకు చెందిన గొడుగు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఎంవీపీ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సభ్యులు వెలగపూడి సేవలను కొనియాడారు. ప్రజాదరణ కలిగిన ఏకైక నాయకుడిగా పేర్కొన్నారు. సమస్యల పరిష్కారంలో ప్రజలతో మమేకమైన తీరును అభినందించారు.



వంశీకృష్ణను సన్మానిస్తున్న కూటమి నేతలు

## వంశీకృష్ణకు అభినందనల వెల్లువ

**మద్దిలపాలెం, జూన్ 9 :** జనసేన పార్టీ నగర అధ్యక్షుడు, దక్షిణ నియోజకవర్గం అసెంబ్లీ విజేత వంశీకృష్ణకు పలువురు నాయకులు కలిసి అభినందించారు. ఆదివారం వారు శివాజీపాలెంలో వంశీకృష్ణను కలిశారు. ప్రభుత్వ ఉద్యోగ సంఘాల నాయకులు, అధికారులు కూడా ఆయన్ను కలిసి తమ సంతోషాన్ని వెలిబుచ్చారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ తమ కూటమి పాలనలో అందరికీ న్యాయం జరుగుతుందన్నారు.

## ‘ప్రజా సేవ కోసమే రాజకీయాల్లోకి వచ్చాను’



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ గోపీబాబు

**పద్మనాభం, జూన్ 9 :** రాజకీయాలను పదవుల కోసం కాకుండా ప్రజా సేవ కోసం స్వీకరించానని పద్మనాభం మాజీ ఎంపీపీ డి. గోపీబాబు చెప్పారు. ఆదివారం కొవ్వాడ సమీపంలోని మామిడి తోటలో గంధవరం పీఏసీఎస్ పరిధిలోని అయిదు గ్రామాలకు చెందిన తన అనుచరులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. భీమిలి కూటమి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు, ఎంపీ అభ్యర్థి శ్రీభరత్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించిన ఆత్మీయులందరికీ ధన్యవాదాలు తెలిపారు. తాను కాంగ్రెస్‌లో, వైసీపీలో ఉన్నప్పుడు తన వెంట నడిచి తాను ఉన్న పార్టీ గెలుపునకు మద్దతు ఇచ్చినట్టే ఈ సార్వత్రిక ఎన్నికల్లో కూడా అభ్యర్థుల విజయానికి అందరూ సహకరించారన్నారు. ఇదే స్ఫూర్తితో గంటా ఆధ్వర్యంలో పని చేస్తూ గ్రామాల అభివృద్ధికి కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆయా గ్రామాల నాయకులు గోపీబాబును సత్కరించారు. ఈ సమావేశంలో మాజీ ఉప సర్పంచులు జి. చంద్రరావు, ఏ. అప్పలనాయుడు, పీఏసీఎస్ మాజీ డైరెక్టరు స్వామి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో అగ్రగామిగా విశాఖ కోఆపరేటివ్ బ్యాంకు

**మధురవాడ, జూన్ 9 :** సహకార సూత్రాలను తూచా తప్పకుండా పాటిస్తూ దేశంలో అగ్రగామిగా విశాఖపట్నం కో ఆపరేటివ్ బ్యాంకు నిలిచినట్టు మధురవాడ బ్రాంచి ఇన్‌చార్జి డైరెక్టర్ జేవీ సత్యనారాయణమూర్తి అన్నారు. మధురవాడ వీసీబీ బ్రాంచి సభ్యుల మహాసభ ఆదివారం స్థానిక ద్రోణంరాజు కల్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధురవాడ శాఖ 1653 మంది సభ్యులతో రూ.122.88 కోట్ల డిపాజిట్లతో అభివృద్ధి బాటలో పయనిస్తుందన్నారు. రూ.48.06 కోట్ల రుణాలు మంజూరు చేసినట్టు వివరించారు. రూ.10.04 కోట్ల షేరు ధనంతో రూ.0.53 కోట్ల నిరర్థక ఆస్తులు ఉన్నాయని తెలిపారు. దేశంలో 51 శాఖలు ఉన్నాయన్నారు. బ్యాంకు చైర్మన్ చలసాని రాఘవేంద్రరావు మాట్లాడుతూ 2010లో మధురవాడ శాఖను ప్రారంభించామని చెప్పారు. ఈ సమావేశంలో సీఈఓ నరసింహమూర్తి, సీనియర్ వైస్ చైర్మన్ గుడివాడ భాస్కరరావు, జోనల్ మేనేజర్ తిరుపతిరావు, మధురవాడ బీఎం అప్పారావు, సభ్యులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జేవీ సత్యనారాయణ మూర్తి



గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న సభ్యులు

## ఘనంగా ఆదర్శ హిందీ ప్రేమి మండలి వార్షికోత్సవం

**భీమునిపట్నం, జూన్ 9 :** బీచ్ రోడ్‌లో వున్న జీఎస్ఆర్ భవన్‌లో ఆదర్శ హిందీ ప్రేమి మండలి 30వ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఆ సంస్థ గౌరవాధ్యక్షుడు గంటా నూకరాజు, తదితరులు మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గంటా మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా ఆదర్శ హిందీ ప్రేమి మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు కాళ్ల సూర్య రామకృష్ణారావు ఎందరో విద్యార్థులకు, అభ్యర్థులకు హిందీలో ఉచిత శిక్షణా తరగతులు నిర్వహించడం అభినందనీయమన్నారు. సంస్థ అధ్యక్షుడు కృష్ణారావు మాట్లాడుతూ తమ సంస్థకు పట్టణంలో శాశ్వత భవనం నిర్మించాలని భావిస్తున్నామని చెప్పారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, వకృత్వ పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అయ్యప్ప సేవా సంఘం నాయకుడు పిల్లి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ఎండాడలో జనసేన విజయోత్సవం

**ఎండాడ, జూన్ 9 :** ఎండాడలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఆ పార్టీ అభ్యర్థుల విజయోత్సవం నిర్వహించారు. జనసేన భీమిలి నియోజకవర్గం ఇన్‌ఛార్జి పంచకర్ల సందీప్, నియోజకవర్గ బూత్ కన్వీనర్ శాఖరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీ కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న జనసేన నాయకులు సందీప్, శాఖరి శ్రీనివాస్, తదితరులు

## ఘనంగా బంగారమ్మ పండగ

**రామ్‌నగర్, జూన్ 9 :** రామ్‌నగర్‌లోని పితానివీధిలో బంగారమ్మ పండగ సందర్భంగా ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు కుమారుడు ప్రతాప్ రుద్ర, అక్కరమాని వెంకట్రావు అమ్మవారికి ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ వార్డు ఇన్‌చార్జి నక్కా కనకరాజు, ఈగల త్రినాథరావు, తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలీ కార్పొరేషన్ డైరెక్టర్ పదవికి తమ్మిన రాజీనామా

**తగరపువలస, జూన్ 9 :** తగరపువలసకు చెందిన పద్మశాలీ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మిన రామలక్ష్మణరావు తన పదవికి రాజీనామా చేశారు. ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మాజీ ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు సిఫార్సుతో తనకు ఈ పదవి లభించిందని, ఆయనతో పాటు వైసీపీ కూడా అధికారం కోల్పోవడంతో నైతిక బాధ్యత వహిస్తూ పదవికి రాజీనామా చేసినట్టు చెప్పారు.

## వర్షాలతో నువ్వు పంటకు జీవం



అనంతవరంలో ఆశాజనకంగా ఉన్న నువ్వు పంట

**పద్మనాభం (రూరల్), జూన్ 9 :** కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు నువ్వు సాగు ఆశాజనకంగా ఉండడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఏటా ఖరీఫ్ సాగుకు ముందు రైతులు నువ్వు పంట వేస్తుంటారు. ఈ పంట ద్వారా వచ్చే ఆదాయాన్ని ఖరీఫ్‌లో వరి సాగులో పెట్టుబడులకు వినియోగిస్తుంటారు. అయితే ఈఏడాది ఎండల తీవ్రత వల్ల మొక్క దశలోనే పంట ఎండిపోయే పరిస్థితి రావడంతో రైతులు ఆందోళన చెందారు. ఈ పరిస్థితిలో ఇటీవల అడపాదడపా కురుస్తున్న వర్షాలకు పంటకు ఊపిరి పోసినట్లయిందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



రామోజీరావు పార్థివదేహం వద్ద నివాళి అర్పిస్తున్న గంటా శ్రీనివాసరావు

## రామోజీరావుకు గంటా నివాళి

**భీమునిపట్నం, జూన్ 9 :** ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత రామోజీరావు మృతి పట్ల మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు నివాళి అర్పించారు. ఆదివారం ఆయన హైదరాబాద్‌లోని ఫిల్మ్ సిటీలో రామోజీరావు పార్థివ దేశాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఈనాడు ఎండీ కిరణ్, మార్గదర్శి ఎండీ శైలజా కిరణ్, రామోజీ ఫిల్మ్ సిటీ ఎండీ విజయేశ్వరిలను పరామర్శించి, ఓదార్చారు.

## ఇళ్లు కేటాయించాలని రైతుల ఆందోళన



ఇళ్ల స్థలాల వద్ద ఆందోళన వ్యక్తం చేస్తున్న రైతులు

**కొమ్మాది, జూన్ 9 :** తమ వద్ద భూములు తీసుకుని, ఇళ్లు కేటాయిస్తామని చెప్పిన అధికారులు ఇప్పుడు అన్యాయం చేస్తున్నారని బక్కన్నపాలెం, కొమ్మాది, రేవళ్లపాలెం గ్రామాల రైతులు ఆదివారం ఆందోళన చేపట్టారు. 2014లో వచ్చిన హుద్‌హుద్ తుపాను బాధితుల కోసం సినిమా పరిశ్రమ ఆధ్వర్యంలో ఆరో వార్డులోని నవోదయ విద్యాలయం వెనుక ఇళ్లు నిర్మించారు. అందుకు అవసరమైన స్థలాన్ని ఆయా గ్రామాల రైతుల నుంచి సేకరించారు. ఆ సమయంలో రైతులు తమకు కూడా ఇళ్లు కేటాయించాలని అధికారులను, నాయకులను కోరారు. ఈ నేపథ్యంలో ఆదివారం కొంతమంది ఆ ఇళ్లను తమకు కేటాయించారని వాటిలో దిగడానికి అక్కడికి చేరుకోవడంతో భూములు కోల్పోయిన రైతులు అక్కడికి చేరుకుని వారిని అడ్డగించి, గేట్లకు తాళాలు వేశారు. దీంతో రైతులకు, ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారికి స్వల్ప వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడంతో హౌసింగ్ ఈఈ విజయలక్ష్మి పీఎం పాలెం పోలీసులతో కలిసి అక్కడికి చేరుకున్నారు. ఈ సందర్భంగా హౌసింగ్ ఈఈ మాట్లాడుతూ బయట వారికి 151 ఇళ్లు కేటాయించామని, ఇంకా 150 ఇళ్లు ఉన్నాయని చెప్పారు. వాటిని రైతులకు ఇస్తామన్నారు. ఇప్పటికే చాలాసార్లు మోసపోయామని, ఈసారి తమకు ఇళ్లు ఇచ్చే వరకూ కదిలేది లేదని రైతులు స్పష్టం చేశారు. సమస్యను ఉన్నతాధికారులు, కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని ఈఈ చెప్పడంతో పీఎం పాలెం సీఐ రామకృష్ణ సమక్షంలో తాళాలు తీసుకుని అప్పటివరకు ఎవరినీ ఇళ్లల్లోకి అనుమతించమని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీడీపీ నాయకుడు పోతిన ఎల్లంనాయుడు, నాగోతి వెంకట్రావు, బంక పోతురాజు, సీపీఎం నాయకులు డి. అప్పలరాజు, ఎం. రమణ తదితరులు పాల్గొన్నారు.

## సీతారామాలయంలో సంక్షిప్త రామాయణ హవనం



హవనం చేస్తున్న అర్చకులు

**సింహాచలం, జూన్ 9 :** శ్రీరాముడి జన్మ నక్షత్రం పునర్వసు పురస్కరించుకుని సింహగిరిపై సీతారామస్వామి సన్నిధిలో సంక్షిప్త రామాయణ హవనాన్ని ఆదివారం సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ముందుగా సుప్రభాత సేవ, ప్రభాతారాధనల తరువాత లక్ష్మణ, హనుమత్ సమేత సీతారామస్వామివార్ల ఉత్సవమూర్తులను ప్రత్యేక వేదికపై అధిష్ఠింపజేశారు. ఆలయ అర్చకులు ఆగమ శాస్త్రాన్ని అనుసరించి మండపారాధన, బింబారాధన, కలశారాధన చేసి, హోమ కుండంలో అగ్నిప్రతిష్ఠాపన చేశారు. శ్రీమద్రామాయణంలోని బాలకాండ (సంక్షిప్త రామాయణం) పఠిస్తూ హవనం జరిపి పూర్ణాహుతి చేశారు. తరువాత ప్రధాన కలశాన్ని శిరస్సున దాల్చి ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేసి అంతరాలయంలో స్వామివారి వద్ద ఉంచి, పవిత్ర జలాలతో భక్తులను ప్రోక్షణ చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈఓ శ్రీనివాసమూర్తి, ఏఈఓ ఆనందకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## గాలిలో తేలిన నిఘా నేత్రం



ఐటీ హబ్ కూడలిలో గాలిలో వేలాడుతున్న సిసి కెమెరా

**సాగర్‌నగర్, జూన్ 9 :** రుషికొండ బీచ్ రోడ్డు ఐట హబ్ జంక్షన్ కూడలిలో ఏర్పాటు చేసిన నిఘా నేత్రం గాల్లో వేలాడుతోంది. బీచ్ రోడ్డులో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా నిఘా కోసం ఏర్పాటు చేసిన సీసీ కెమెరా గాలిలో వేలాడుతూ కింద పడిపోయే అవకాశం ఉంది. లక్షలు వెచ్చించి బీచ్ రోడ్డులో పలుచోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. వాటిపై సరైన పర్యవేక్షణ లేకపోవడంతో ఇదిగో ఇలా గాలిలో వేలాడుతూ కనిపిస్తున్నాయి. అధికారులు స్పందించి వీటి నిర్వహణ పట్ల శ్రద్ధ చూపాలని పలువురు కోరుతున్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**ఎండాడ, జూన్ 9 :** విశాలాక్షినగర్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని 33 కేవీ/11కేవీ ఫీడర్ నిర్వహణ దృష్ట్యా సోమవారం ఉదయం 9 నుంచి సాయంత్రం 4 వరకు సరఫరా ఉండదని ఏఈఈ రాజేష్ తెలిపారు. ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఫీడర్ పరిధిలోని వినియోగదారులు విషయాన్ని గమనించి, సహకరించాలని కోరారు.

## రుషికొండ తీరానికి సందర్శకుల తాకిడి



పర్యాటకులతో కిటకిటలాడుతున్న రుషికొండ బీచ్

**సాగర్‌నగర్, జూన్ 9 :** రుషికొండ, సాగర్‌నగర్ బీచ్‌లతో పాటు నగరంలోని పలు పర్యాటక ప్రాంతాలు సందర్శకులతో ఆదివారం కిటకిటలాడాయి. వేసవి సెలవులు కావడంతో పర్యాటక ప్రాంతాలకు సందర్శకులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. బీచ్‌లో సముద్ర స్నానాలు చేస్తూ ఆట పాటలతో సందడిగా గడిపారు. మరికొందరు బోటు షికారు చేస్తూ ఉల్లాసంగా కనిపించారు. తీర ప్రాంతాల వైపు సందర్శకులు పోటెత్తడంతో బీచ్ రోడ్డులో విపరీతమైన రద్దీ నెలకొంది.

**ఆరిలోవ, జూన్ 9 :** నగరంలోని ఇందిరాగాంధీ జూ పార్కుకు ఆదివారం సందర్శకుల తాకిడి పెరిగింది. సుమారు తొమ్మిదివేల మంది జూపార్కును సందర్శించగా రూ. 7.50 లక్షల మేర ఆదాయం సమకూరినట్టు జూ క్యూరేటర్ డాక్టర్ నందనీ సలారీయా తెలిపారు.

## ఆకట్టుకున్న శాస్త్రీయ నృత్యాలు

**మధురవాడ, జూన్ 9 :** వారాంతపు వినోద కార్యక్రమాల్లో భాగంగా శిల్పారామంలో ఆదివారం నగరానికి చెందిన జోష్ డ్యాన్స్ అకాడమీ కళాకారులు శాస్త్రీయ నృత్యాలు ప్రదర్శించారు. రామ..రామ, జై నాగార్జున, ఎం తెంతదయనీది ఓ సాయి, భావములో.. తదితర కీర్తనలకు శివ కేశవ్, రమ్య, హాస్య, ఆశాలత తదితరులు నృత్యరీతులు సమకూర్చారు.